VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702903

సంపుటి 18 సంచిక 337] విజయవాడ 14—3—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల
ఉద్యమం సందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు
"విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40–00	....	రు. 55–00
6 నెలలకు	20–00	....	28–00
3 నెలలకు	11–00	....	14–00
నెలకు	3–75	....	5–00

కంబి, ధర్మవరం, కాశ్మీర్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు పేరు పొందిన
మెహర్ క్లాత్ షాప్
గవర్నరుపేట విజయవాడ-2
ప్రో॥ మాజేటి రామమోహనరావు & కో.
ఫోన్ నెం. 4134 & 5948

తెలంగాణా నికర మిగులు నిధులు రు. 34.10 కోట్లు

ప్రత్యేక అకౌంటెంట్ జనరల్ శ్రీ కుమార్ లలిత్ నిర్ధారణ

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 13

1956 నవంబరు 1 వ తేదీ నుండి, 1968 మార్చి 31 వ తేదీ వాటికి తెలంగాణా మిగులు నిధులు రు. 34 కోట్ల 10 లక్షలని స్పెషల్ అకౌంటెంట్ జనరల్ శ్రీ కుమార్ లలిత్ లెక్క కట్టారు.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల పెట్టుబడుల అకౌంట్లను రుణాలను, అడ్వాన్సులను, బోర్డులు, కార్పొరేషన్‌ల కార్యకలాపాలను పరిగణనలోనికి తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వివరణల ఆధారంగా తెలంగాణా నికర మిగులు రు.34.10 కోట్లని శ్రీ కుమార్ లలిత్ లెక్కతేల్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో శ్రీ కుమార్ లలిత్ నివేదికను ప్రకటించారు.

జనవరి 19 అఖిలపక్ష ఒప్పందానుసారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యర్థనపై తెలంగాణా మిగులు నిధులు లెక్కకట్టడానికిగాను ఆడిటర్ జనరల్ ప్రతినిధిగా స్పెషల్ అకౌంటెంట్ జనరల్ శ్రీ కుమార్ లలిత్‌ను కేంద్ర ప్రభుత్వం పంపిన విషయం పాఠకులకు విదితమే.

నేడు శాసనసభలో బడ్జెట్‌పై ప్రసంగం కొనసాగుతుండగా మధ్యలో జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి ప్రకటనకు రెండు గంటలు ముందుగా శ్రీ కుమార్ లలిత్ నివేదిక వున్న కవరు ముఖ్యమంత్రికి అందింది. ఆ కవరు సీలును ముఖ్యమంత్రి సభలో తొలగించారు.

ఆ నివేదికలో మిగులునిధులు పేర్కొన్న భాగాన్ని కనుగొనడానికి అధికారుల సహాయంతో ముఖ్యమంత్రికి కొంతసేపు పట్టింది.

నివేదిక ప్రతులు సభ్యులకు అందేటట్లు చేయవలసిందిగా స్పీకర్ శ్రీ బి. వి. నుద్దా రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

తెలంగాణా మిగులు నిధులను లెక్కకట్టే ఈ ప్రత్యేకమైన పనికి స్పెషల్ అకౌంటెంట్ జనరల్‌ను పంపినందుకు భారత కంట్రోలర్ - ఆడిటింగ్ జనరల్‌కు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నివేదిక విషయమై ప్రభుత్వం రీజనల్ కమిటీని సంప్రదించనున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

గతంలో ఖర్చుచేసిన తెలంగాణా నిధులు 22 కోట్లు మినహాయించగా తేలిన మిగులు నిధులు ఈ అమొత్తం అని శ్రీ బ్రహ్మానంద రెడ్డి స్పష్టతా విలేకరులతో అన్నారు.

శ్రీ కుమార్‌లలిత్ నివేదికను శాసనసభలో ప్రవేశ పెట్టకమునుపు జనవరి 19 వ తేదీ ఒప్పందముపై సంతకాలు చేసిన నాయకులు తరఫున ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశంలో ఈ విషయం పాఠకులకు విదితమే.

అకౌంటెంట్ జనరల్ రు. 81,51,685 వ్యాపార ప్రకటనలపై

న్యూఢిల్లీ, మార్చి 13

1967 నవంబరు 1 నుండి 1969 జనవరి 31 లోగా ఆకాశవాణిలో జరిగిన వ్యాపార ప్రకటనల ద్వారా రు. 81,51,685 ల ఆదాయం వచ్చిందని రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఒక ప్రశ్నకు లోక్‌సభలో వ్రాత పూర్వక సమాధానమిస్తూ తెలియజేశారు.

విభిన్న భారతి కేంద్రాలన్నింటిలోనూ వ్యాపార ప్రకటనలు దశల వారీగా ప్రవేశ పెట్టబడతాయని కూడా ఆయన చెప్పారు.

రైతుల శిక్షణకై 30 వేల ట్రాన్సిస్టర్లు

న్యూఢిల్లీ, మార్చి 13

అధిక దిగుబడి వంటల పథకాన్ని అమలు పరుస్తున్న జిల్లాలో రైతుల విద్యాశిక్షణలకు తోడ్పడేందుకుగాను 30 వేల కొత్త ట్రాన్సిస్టర్ సెట్లు వందబడతాయని ఒక ప్రశ్నకు సమాధానంగా నేడు లోక్‌సభలో ప్రకటించబడింది.

'మార్క్సిస్టుపార్టీ 8 వ మహాసభ'పై శ్రీ సందూరి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 13

మార్క్సిస్టు ఎక్యుకేషనల్ సొసైటీ అధ్యర్యాన నారాయణగూడా లోని వై. యం. సి. ఏ ఆడిటోరియంలో యీ నెల 14 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు జరిగే సభలో 'కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) 8 వ మహాసభ' అనే అంశంపై శ్రీ సందూరి ప్రసాదరావు ప్రసంగిస్తారని కన్వీనర్ శ్రీ మొహిత్ సేన్ తెలియజేస్తూ. సభకు హాజరవవలసిందిగా కోరుతున్నారు.

విశాలాంధ్ర కార్యాలయంలో జరిగిన వీడ్కోలు సభలో శ్రీమతి స్వెత్లానా ప్రసంగిస్తున్న దృశ్యం

మూడు ప్రాంతీయ కమిటీల సూచనపై రాజశేఖర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 13

ఈనెల 12 వ తేదీ శాసనసభలో కమ్యూనిస్టు శాసనసభ్యులు ప్రభాకర చౌదరి, ఆంధ్ర ప్రదేశ్‌లో మూడు ప్రాంతీయ కమిటీలను ఏర్పరచాలనీ, ఆ కమిటీలకు డబ్బు ఖర్చుచేసే అధికారముకూడా ఇవ్వాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ఇట్టి సూచనలు ద్రోహంచేయువు. ఇది కమ్యూనిస్టుపార్టీ. అఖిల ప్రాంతీయ పార్టీగా భిన్నమైందని, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, ప్రకటిస్తున్నారు.

పాక్‌లో ప్రత్యక్ష ఎన్నికలు

పార్లమెంటరీ ప్రభుత్వ ఏర్పాటుపై ప్రతిపక్షాల కోర్కెలకు అయూబ్ సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 13

పాకిస్తాన్‌లో వయోజన ఓటింగ్ ప్రాతిపదికపై ప్రత్యక్ష ఎన్నికలు జరిపించేందుకు పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు, రౌండ్‌టేబుల్ సమావేశంలో ఒప్పందం కుదిరిందని పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ నేడు ప్రకటించారు.

పాకిస్తాన్ రేడియో ప్రకారం అయూబ్ ఖాన్ రావల్పిండిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు ప్రతిపక్ష నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం అనంతరం ఈ పత్రికాగోష్ఠి జరిగింది.

10 సంవత్సరాల క్రితం అయూబ్ రక్తరహిత తిరుగుబాటుతో అధికారం చేజిక్కించుకున్నప్పుడు తొలగించిన పార్లమెంటరీ ప్రభుత్వ విధానాలను తిరిగి పునరుద్ధరించటానికి అయూబ్ నిన్న వాగ్దానం గావించారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయంవల్ల దేశంలో స్థిరత్వం ఏర్పడుతుందని ప్రజలు యిక ఆందోళనను విరమిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

వయోజన ఎన్నికద్వారా ప్రజా ప్రతినిధుల ఎన్నిక, పార్లమెంటరీ విధానమైన ప్రభుత్వం ఈ రెండు అంశాలు రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధానంగా చర్చింపబడ్డాయనీ మొదటి అంశాన్ని జాతీయ అసెంబ్లీకి పంపటంద్వారా సులభంగా పరిష్కరించవచ్చునీ అయితే రెండవ అంశం బిల్లుగా మారేముందు ఇంకా కొంత సందేహ నివృత్తి గావాల్సి ఉందనీ అయూబ్ తెలిపారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని సవరించటం ద్వారా దాన్ని పార్లమెంటరీ విధాన ప్రభుత్వంగా మార్చాలని ఆయన ఉద్దేశపడుతున్నారు. కాంతియుత రాజ్యాంగబద్ధ విధానంలో అధికారాన్ని బదిలీచేయాలని తాను ఉద్దేశపడుతున్నట్లు ఆయన చెప్పారు.

తనకు వాస్తవాలు తెలియవని చెప్పారు.

రౌండు టేబుల్ సమావేశంలో యింత వరకూ జరిపిన చర్చలపై మంత్రి నర్గం. ముస్లింలీగ్ బృందం ఒక గంటసేపు సంయుక్తంగా చర్చలు జరిపినట్లు పాకిస్తాన్ రేడియో పేర్కొంది.

తూర్పు పాకిస్తాన్‌లో హింసాసర్జన్ల సమ్మె కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 13

తూర్పు పాకిస్తాన్‌లోని హింస సర్జన్లు తమ డిమాండ్లు నెరవేరకపోతే సమ్మె కొనసాగిస్తారని తెలియజేసినట్లు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

ఢాకా వైద్యకళాశాల ఆసుపత్రిలో నర్సులు కూడా కోర్కెల సాధనకై నాలుగు గంటలసేపు లాంఛనంగా సమ్మె జరిపినట్లు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

గిల్ అరెస్టు

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి

చండీగఢ్, మార్చి 13

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్‌ను నేటి ఉదయం ఇక్కడ విమానాశ్రయంలో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 5 క్రింద లూధియానా పోలీసులు అరెస్టు చేశారు.

లూధియానా జిల్లాలోని గ్రామంలో జరిగినట్లు చెప్పబడుతున్న గోధుమల కుంభకోణం సంఘటన సందర్భంగా గిల్‌ను అరెస్టుచేసినట్లు చెప్పబడుతున్నది.

ప్రస్తుతం పంజాబ్ శాసనసభ్యుడైన గిల్ శాసనసభాలిసమావేశంలో ప్రమాణస్వీకారం నిమిత్తం ఢిల్లీనుండి తిరిగి వస్తుండగా ఈ అరెస్టు జరిగింది.

ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్‌ను అడగ్గా తానేమి చెప్పడానికీ నిరాకరించారు.

బెయిల్ మంజూరు

చండీగఢ్, మార్చి 13

ఈ ఉదయం లూధియానా పోలీసులచే అక్కడ అరెస్టుచేయబడిన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్లుకు, 10 వేల తాత్కాలిక బెయిలును పంజాబ్ హైకోర్టు మంజూరుచేసింది.

రౌండ్ టేబుల్ సమావేశం చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 13

రాజకీయ, రాజ్యాంగ సంస్కరణలపై చర్చలు జరిపే నిమిత్తం పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశం తిరిగి నేడు రావల్పిండిలో ప్రారంభమైనట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

శ్రీ కామేశ్వర్రావు 11 పౌన్లు తగ్గుదల

9 వ రోజు నిరశన కొనసాగింపు

విజయవాడ, మార్చి 13

విద్యుత్ ఉద్యోగ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎ. ఎస్ కామేశ్వరరావు. విద్యుత్ శ్రామికుల కోర్కెలసాధన నిమిత్తం సాగిస్తున్న నిరవధిక నిరాహారదీక్ష నేటికి తొమ్మిదవరోజు ప్రవేశించింది సత్యాగ్రహిని వైద్య పరీక్షచేస్తున్న డా॥ బి. వి. ఆర్. ఎటుంబరావుగారి వైద్యనివేదిక ప్రకారం యీరోజు వారు 11 పౌనులు బరువు కోల్పోయారు. నాడి 64. బి. పి. 100-80. సాధారణ ఆరోగ్యం క్షీణిస్తున్నది అన్నారు.

విరామ సమయంలో నిన్నటిరోజున వందలాది స్థానిక విద్యుత్ శ్రామిక ఉద్యోగులు సత్యాగ్రహ మందిరివద్ద సమావేశమై తమ కోర్కెలను తక్షణమే నెరవేర్చవలసింది గానూ, నిరశన దీక్ష జరుపుతున్న శ్రామిక నాయకుని ప్రాణాలను కాపాడవలసిందిగానూ నినాదాలు చేశారు.

పొగాకుపై సుంకం తగ్గింపుకై కృషి

ఆంధ్ర ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని శాసన మండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు సూచన

హైదరాబాద్, మార్చి 13

ఆంధ్రదేశంలో పొగాకు గత 3 సంవత్సరాల నుంచి పెద్ద మొత్తంలో నిలవ ఉండటం వల్లనూ, చెడిపోవటం వల్లను రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి రైతాంగంపడే దాడులు విపరీతంగా ఉన్నాయనీ, ప్రభుత్వం వెంటనే తగ్గుముఖ్య తీసుకుని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి ఎగుమతి సుంకం రూపంలో నైనా 20 శాతం ఎన్నును వెంటనే రద్దు చేసేలా చూడాలని నేడు శాసనమండలిలో సావధాన తీర్మానంపై మాట్లాడుతూ కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు కోరారు.

మన రాష్ట్రంలో పొగాకు పరిశ్రమ దినదినాభివృద్ధి చెందుటచే కొన్ని లక్షల కార్మికులకు, కొన్ని వందల వ్యాపారస్తులకు జీవనోపాధి సమకూరుతున్నదని, దీనివలన కేంద్రప్రభుత్వానికి గణనీయమైన మొత్తాలు సుంకాలరూపంలో ముడుతున్నాయనీ అన్నారు.

గత 3సంవత్సరాలుగా రాష్ట్రంలోపొగాకు విపరీతంగానిల్వపడిఉండటంచేతగుత్తవ్యాపారస్తులు నికృష్టమైన ధరలకు కొనేందుకు సంకల్పించుకున్నారని అన్నారు.

నాణ్యం తక్కువగావుండే పొగాకును కొనేందుకు కొన్ని దేశాలు సిద్ధంగాఉన్నాయి. మరికొన్ని దేశాలు మంచి నాణ్యతగల పొగాకును కోరుతున్నాయి.

ఎగుమతి సుంకాలను రద్దుపరచుట ద్వారా విదేశీ వ్యాపారం పెంపొందించుటకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రిగారు ఎన్నో వర్యాయాలుచూస్తాం చేస్తాం అనే వాగ్దానాలుచేయటం, బయట మాత్రం పోటీగా ఉన్నామాలు మాత్రం చేయటం అలవాటు అయిందనీ, అలా కాకుండా క్రియద్వారా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిద్వారా, ఏలేశ్వరం మంత్రిగారు ఢిల్లీలోని కృషిక్ భవన్‌ముందు సత్యాగ్రహం చేసైనా సరే యీ రైతాంగ సమస్యను తీర్చాలని శ్రీ కృష్ణారావు కోరారు.

మంత్రిగారు సావధాన తీర్మానానికి జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వదే పదే విజ్ఞప్తి చేస్తున్నదనీ, రాష్ట్రంలో కోట్లు స్టోరేజి, గోదాంలను కట్టించవలసిందిగా కోరుతున్నామనీ, అయితే కేంద్రం అందుకు సుముఖతను వ్యక్తంచేయలేకపోతే తెలిపేందుకు విచారిస్తున్నానని అన్నారు.

తీతలీకరణ గిడ్డంగులు నిర్మిస్తే మూడు సంవత్సరాలవరకు నిల్వచేసినా చెడిపోవని కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తాల్లో ఎక్సైజు సుంకం రూపంలో వసూలుచేస్తున్నదనీ, కాని ఒక్క పైసకూడా రైతులకొరకై రాష్ట్రంలో ఖర్చుచేయటంలేదనీ, అందుకు తాను ఎంతైనా విచారిస్తున్నానని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దొరవలవ పుగాకు బోర్డును ఏర్పాటుచేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నదని మంత్రిగారు అన్నారు.

పుదుచ్చేరిలో

డి. యం. కె-కమ్యూనిస్టు సంయుక్త మంత్రివర్గం

12 అంశాల కనీస కార్యక్రమ ప్రాతిపదికపై

మద్రాసు మార్చి 13

డి. యం. కె నాయకులకు, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులకూ మధ్య నేడిక్కడ జరిగిన సమావేశంలో 12 అంశాల కనీస కార్యక్రమ ప్రాతిపదికపై సంయుక్త మంత్రివర్గం ఏర్పాటుచెయ్యాలని అంగీకరింపబడింది.

పుదుచ్చేరి మిశ్రమ మంత్రి వర్గంలో ఎంత మంది ఉండేదీ తర్వాత నిర్ణయింపబడుతుంది. మంత్రివర్గంలో ఒకకమ్యూనిస్టు సభ్యుడుంటారు.

ఈ మేరకు జరిగిన ఒక ఒడంబడికపై తమిళనాడు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎమ్ కళ్యాణసుందరం, డి. ఎమ్. కె. అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎన్. వి. నటరాజన్‌లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పుదుచ్చేరి కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. సుబ్బయ్యల సమక్షంలో సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం రెండుపార్టీలూ తమ స్వతంత్ర ప్రతిపత్తిని ప్రత్యేకతను నిలుపుకుంటాయి. మంత్రి వర్గం పొరపాటులు లేకుండా సజావుగా పనిచేసేట్లుగా మంత్రి వర్గ కార్యకలాపాలను రెండు పార్టీల నాయకులు సమన్వయంచేస్తూ వుంటారని శ్రీ కళ్యాణ సుందరం వివరించారు.

ఈ ఒడంబడిక ప్రకారం పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంపై కేంద్రం హిందీని రుద్దటాన్ని సంయుక్తమంత్రివర్గం ప్రతిఘటిస్తుంది. పుదుచ్చేరి, కరైకాల్‌లో తమిళాన్నీ, మాహీలో మళయాళాన్నీ, యానాంలో తెలుగునూ అధికారభాషలు చెయ్యటానికి కృషిచేస్తుంది. ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలు సహభాషలుగా కొనసాగుతాయి.

1956 లో పుదుచ్చేరి భారతదేశంలో సంలీనమైన తర్వాత ఏర్పడిన మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం యిదే అవుతుంది.

ఫరూక్ మరికర్ ఎన్నిక

పుదుచ్చేరి శాసనసభ డి యం కె నాయకుడుగా

మద్రాసు మార్చి 1

పుదుచ్చేరి శాసనసభలో డి. యం, కె. పార్టీ నాయకుడుగా 32 ఏళ్ళ మహమ్మద్ ఫరూక్ మరికర్ నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

బదునుపు సభ్యులుండే తన మంత్రివర్గ సభ్యులపేర్లను శ్రీ మరికర్ లెఫ్టినెంట్ గవర్నరుకు నేడుగాని. రేపుగాని సమర్పిస్తారని. మార్చి 16 అర్ధరాత్రిలోగా కొత్త మంత్రివర్గం పదవీస్వీకారం చేస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలియజేశారు.

పుదుచ్చేరి మంత్రివర్గం సంయుక్త మంత్రివర్గమేగాని, మిశ్రమ మంత్రివర్గం కాదని శ్రీ కరుణానిధి వివరించారు.

సమైక్యంగావుండి, మంత్రివర్గ సుస్థిరతకు తోడ్పడవలసిందిగా పుదుచ్చేరి శాసన సభ్యులకు తమిళనాడు మంత్రులు విజ్ఞప్తి చేశారు.

సభానంతరం మంత్రివర్గ సభ్యులపేర్లను నిర్ణయించేందుకుగాను శ్రీయుతులు మరికర్, కరుణానిధులు సంప్రతింపులుజరిపారు.

2 లక్షల 83 వేల టన్నుల బియ్యం దిగుమతి 1969 లో

న్యూఢిల్లీ, మార్చి 13

1969 లో 2.83 000 టన్నుల బియ్యం దిగుమతికి ఏర్పాట్లు జరిగాయని ఆహారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే లోక్‌సభ ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా జవాబిస్తూ తెలియజేశారు.

త్వరలో మూడవ కమ్యూనిస్టు పార్టీ

కలకత్తా, మార్చి 13

ఇంకఏమాత్రం ఆలస్యం చేయకుండా మూడవకమ్యూనిస్టు పార్టీని ఏర్పాటుచేయాలని నక్సలైట్లు తీర్మానించేశారని. ఆదివారాల్లోగా యీ పార్టీఏర్పాటు జరుగవచ్చునని తెలుస్తోంది.

అఖిలభారత కమ్యూనిస్టు విప్లవవాదుల సమన్వయ సంఘ సమావేశంలో యీ నిర్ణయము తీసుకొనబడినట్లు వారి అధికార వార పత్రిక 'దేశ్‌వ్రతి' యీ వారపు సంచిక ప్రకటించింది.

వైనా విషయంలో అఖిలభారత విప్లవ కారుల సమన్వయ కమిటీకి. ఆంధ్రప్రదేశ్ సమన్వయ కమిటీకి విభేదాలున్నట్లుగాకూడా ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

సెప్టెంబరు 19 సమ్మె

పనికి హాజరుకాని తాత్కాలిక సిబ్బందికి తిరిగి ఉద్యోగాలు

—లోక్‌సభలో మంత్రి శ్రీ శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13

దౌర్జన్యం, బెదరింపులు, ప్రేరేపణ ఫిర్యాదులు వున్నవారు మినహా సెప్టెంబరు 19 న సమ్మెలో పాల్గొన్నందుకు ఇంకా సస్పెన్షన్‌లో వుంచిన మిగతా ఉద్యోగుల నందరినీ తిరిగి పనిలో చేర్చుకోవాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

ఇది సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్న వారి పట్ల మరికొంత ఉదార వైఖరి అని దేశీయాంగ వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ విద్యా చరణ్‌శుక్లా నేడు లోక్‌సభలో ప్రకటించారు

అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టంలోని నిబంధన ననుసరించి కేవలం పనికి హాజరు కాకపోవడమే నేరంగా గల వారిని మినహాయించి ఇతర నేరాల విషయంలో సర్వీసు నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యతీసుకోబడు తుందని శ్రీ శుక్లా చెప్పారు.

ప్రాసిక్యూషన్‌లోవున్న కేసులు డాగ్రత్తగా పరిశీలింపబడతాయని, తగినంత ఆధారం లేని కేసుల విషయంలో చట్టప్రకారం స్థానిక విచారణల రద్దును చర్యలు తీసుకోబడతాయని చెప్పారు.

ఇదివరకే ఒక మాసం వేతనం ఇచ్చి ఉద్యోగం నుండి తొలగింపబడిన తాత్కాలిక ఉద్యోగుల విషయంలో, పనికి హాజరు కానందుకే వారిని అరెస్టుచేసి లేదా ప్రాసిక్యూషన్‌చేసి ఉద్యోగం నుండి తొలగించినట్లయితే తిరిగి వారందరూ పనిలో చేర్చుకోబడతారని శ్రీ శుక్లా చెప్పారు.

ఈ సడలింపులను పూర్తిగా, త్వరితంగా అమలు పరచడానికి చర్యలు తీసుకోబడతాయని, ఇందువలన చర్యకు గట్టి ఆధారాలున్న కేసుల విషయంలోనే టెర్మినేషన్ ఉత్తర్వులు మినహాయించబడతాయని ఆయనఅన్నారు.

క్రమశిక్షణా పద్ధతుల క్రింద సస్పెన్షన్‌లో వుంచబడిన ఉద్యోగుల విషయంలో, ప్రాసిక్యూట్ చేయబడిన ఉద్యోగుల విషయంలో వర్తింపజేసిన బౌదార్యసూత్రాలే వర్తింపజేసి తిరిగి పనిలో చేర్చుకోవలసిందిగా ఉత్తర్వు చేయబడుతుందన్నారు.

రాజ్యసభలో శ్రీ శుక్లా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 13

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్న 9,000 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగుల్లో అత్యధిక సంఖ్యాకులను కేంద్రం తీసుకున్న ఉదార వైఖరి వలిత ంగా మేలుకలుగుతుందని విదేశాంగ వ్యవహారాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీ విద్యా చరణ్ శుక్లా రాజ్యసభలో నేడు తెలియజేశారు.

ప్రభుత్వ ధోరణిలో మరింత సడలింపును కనబరుస్తూ ప్రభుత్వ ప్రకటన వెలువడిన మీటట వామపక్షాలకు చెందిన ఎలుపుడు సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి యీ విషయం చెప్పారు. లోక్‌సభలో కూడా యిటువంటి ప్రకటనే అంతకు ముందు చెయ్యబడింది.

శ్రీయుతులు చిత్తజాను (ఫా.బ్లా),ముల్కా గోవిందరెడ్డి (పి. యస్. పి), వి. బి. దాల ఉండ్రమీనన్ (క. పార్టీ), సి. అచ్యుత మీనన్ (క. పార్టీ) లు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ యీ క్రొత్త పద్ధతివల్ల కొద్ది రోజుల్లో మంది తప్ప మిగిలిన ఉద్యోగులందరూ లాభపడతారని శ్రీ శుక్లాచెప్పారు.

సమ్మెజరిగిన తర్వాత గుర్తింపు రద్దు చెయ్యబడిన కేంద్ర ఉద్యోగుల సంఘాల గుర్తింపును పునరుద్ధరించమంటూ సభ్యులు చేసిన డిమాండ్‌ను మంత్రి తిరస్కరించారు. ఆ సంఘాలకు తిరిగి గుర్తింపు యిచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదనికూడా ఆయన చెప్పారు.

వ్యక్తిగత నిందలపై నిషేధం: క్రమశిక్షణపై కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 13

ఒకరిపై మరొకరు వ్యక్తిగత ఆరోపణలు చేసుకోవడం నుండి కాంగ్రెస్ సభ్యులను కాంగ్రెస్ కార్యవర్గం నిషేధించింది. వ్యక్తిగత ఆరోపణలుజరిగితేఅదిక్రమశిక్షణా రహితమైన చర్యగా పరిగణింపబడుతుందని కార్యవర్గం పేర్కొన్నది.

ఆ విధమైన క్రమశిక్షణా రాహిత్య చర్యలపై తగిన స్థాయిలో తగు చర్య తీసుకోవలసిందిగా కార్యవర్గం ఆదేశించింది.

పార్టీ క్రమశిక్షణపై రెండు గంటలపాటు చర్చ అనంతరం నేడు ఈ తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది. ఈతీర్మానం దాదాపు కీ॥ శే॥ నెహ్రూ హయాంలో 1951 ఏప్రిల్ 7 వ తేదీన ఆమోదించిన తీర్మానం రూపంలోనే వుంది.

అయితే వ్యక్తిగత ఆరోపణ క్రమశిక్షణారాహిత్యతర్య అవుతుందని స్పష్టీకరించే పేరా ఒకటి చివరలో చేర్చబడింది.

బిర్లాలతో శ్రీ మురార్జీదేశాయ్‌కి సరోక్ష వ్యాపార సంబంధాలున్నాయని శ్రీ బంద్రశేఖర్ ఇటీవల రాజ్యసభలో చేసిన విమర్శపై చర్చించిన తదుపరి ఈ తీర్మానం చేయబడినదు గమనార్హం.

ఈతీర్మానం భవిష్యత్‌లో జరిగే ఘటనలకే వర్తిస్తుందా లేక చంద్రశేఖర్ విషయంతో సహా గతానికి కూడా వర్తిస్తుందా అని విలేకరులడిగిన ప్రశ్నకు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ జవాబిస్తూ చంద్రశేఖర్ ఆరోపణల విషయాన్ని పార్లమెంటరీ పార్టీ ఇప్పటికే పరిశీలిస్తున్న దన్నారు.

అధికార హోదాలోవున్న వారిపై దాడి చేయడమే సాధారణంగా జరుగుతున్నప్పటికీ ఈ తీర్మానం మంత్రులు, సభ్యులపై ఆరోపణలు చేయడాన్నికూడా నిషేధిస్తుందని శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

క్రమశిక్షణా రాహిత్య సమస్యను కార్యవర్గం చర్చించినపుడు, ఈ విషయమై 1951 లోనే తీర్మానం చేయబడిన విషయం గమనించిందని. దాని ప్రాతిపదికగా కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. అప్పటి తీర్మానం నేటి పరిస్థితుల్లోకూడా చెల్లుబడి అవుతుందని కార్యవర్గం అభిప్రాయపడి కొద్ది చేర్పులతో ఆ తీర్మానాన్ని పునరుద్ఘాటించిందని చెప్పారు.

కాంగ్రెస్ లేదా కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించే విధానాలను పార్టీ సభ్యులు పార్టీలోను, కమిటీ సమావేశాలోనుమినహా మరెక్కడాబయిండడం లేదా విమర్శించడం జరగరాదని. అలాగే పార్టీలోనే వేరేపార్టీని ఏర్పాటు చేయరాదని కార్యవర్గం తీర్మానం స్పష్టీకరించింది.

కార్యవర్గ తీర్మానం పాఠం ఇలావుంది:

కాంగ్రెస్ సభ్యులలోను, కాంగ్రెస్ కమిటీలు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ లలోను క్రమశిక్షణా రాహిత్యం పెరుగుతున్నందున సమర్థవంతంగా పనిచేయడానికి కాంగ్రెస్ ప్రతిష్టకు, అది పనిచేస్తున్న లక్ష్యాలకు హానికలిగించే విధంగా విచ్ఛిన్న ధోరణుల ప్రోత్సాహానికి కార్యవర్గం విచారణ వ్యక్తం చేసింది.

నేటి పరిస్థితులలో కాంగ్రెస్ సభ్యులలో క్రమశిక్షణను పరిపక్షీంచవలసిన అవసరం ఎంతో వుంది. క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలపై అందునిమిత్తం తయారు చేయబడిన నిబంధనల ననుసరించి చర్యలు తీసుకోబడతాయి. పార్టీలోనే ప్రత్యేక పార్టీ లను ఏర్పాటు చేయరాదు

కాంగ్రెస్ లేదా కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించే విధానాలను కాంగ్రెస్ సభ్యులు పార్టీ లేదా కమిటీ సమావేశాల్లో మినహా వెలుపల ఖండించరాదు. విమర్శించరాదు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీల సభ్యులు దీనిని దృష్టిలో పెట్టుకొని పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలలో తమ కార్యకలాపాలను నిర్వర్తించాలి. ఇందుకు భిన్నమైన చర్య ఏదిజరిగినా అది క్రమశిక్షణ ఉల్లంఘనగా పరిగణింపబడుతుంది. కాంగ్రెస్ సభ్యులు ఏ రంగంలో పని చేస్తున్నప్పటికీ, హుందా తనంతో వ్యవహరిస్తూ, పార్టీ ప్రతిష్ట సాంప్రదాయాలను కాపాడాలి.

ఒక కాంగ్రెస్ సభ్యునిపై మరొక కాంగ్రెస్ సభ్యుడు వ్యక్తిగత ఆరోపణలు చేసే ధోరణి పెరగడం వల్ల కార్యవర్గం ఆందోళనను వ్యక్తం చేసింది. అటువంటి చర్యలు క్రమ శిక్షణ ఉల్లంఘన చర్యలుగా పరిగణింప బడతాయి. తగు స్థాయిలో అవసరమైన చర్య తీసుకోబడుతుంది.

పశ్చిమ బెంగాల్ శాసనమండలిలో గందరగోళం

కలకత్తా, మార్చి 13

పశ్చిమ బెంగాల్ శాసన మండలి నిన్నటి సమావేశాన్ని వాయిదావేస్తూ ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల కేకలమధ్య ఉపాధ్యక్షుడు ప్రకటించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హబిబుర్‌రహ్మాన్ గవర్నర్ ప్రసంగంపై మాట్లాడుతూ వున్న ఎన్నికల ముందు, తరువాత జరిగిన సంఘటనలను ప్రస్తావించడంతో సభలో వుద్రిక్త బయలుదేరింది. ప్రొఫెసర్ నిర్మల్ బోస్ కాంగ్రెస్ సభ్యుని ప్రసంగానికి తీవ్రమైన అభ్యంతరం తెలుపుతూ, రాష్ట్రంలోని మత సామరస్యానికి భంగం కలిగించే ఎలాటి ప్రసంగాలు చేయరాదన్నారు.

ఉపాధ్యాయ నియోజకవర్గానికి చెందిన శ్రీ సంతోష్ భట్టాచార్‌జీ మాట్లాడుతూ కాంగ్రెసు సభ్యుని ప్రసంగం అభ్యంతర కరమైనదిగా పేర్కొంటూ ఆ ప్రసంగాన్ని రికార్డు నుండి తొలగించవలసిందిగా ఉపాధ్యక్షుడు శ్రీ వుపేన్ బర్మన్‌ను కోరారు

ఎక్సైజుమంత్రి శ్రీ కృష్ణచంద్రహాల్‌దార్, ప్రభుత్వం తరఫునవర్తించాలంటూ మతసంబంధమైన ప్రసంగాన్ని సభ్యుడు చేయకుండా వుండవలసిందన్నారు.

కాంగ్రెస్ సభ్యుని ప్రసంగాన్ని పరిశీలించి, తొలగించవలసిన భాగాలను గూర్చి తన నిర్ణయాన్ని తెలియజేస్తానని చెప్పా యిరు పక్షాల అభ్యంతరాలమధ్య శాసనమండలిని వాయిదా వేస్తున్నట్లు సభాధ్యక్షుడు ప్రకటించారు.

అంతకుముందు గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై చర్చించే చట్ట బద్ధమైన హక్కులను గురించి గందరగోళం బయలుదేరింది. అభినందన తీర్మానంలో యునైటెడ్‌ఫ్రంటు మంత్రివర్గాన్ని తొలగించిన విషయం వుంది గనుక ఆ తీర్మానాన్ని చర్చించే హక్కు సభకు లేదని ప్రతిపక్ష నాయకుడు ప్రొఫెసర్ నిర్మల్‌భంజ్ బట్టాచార్‌జీ పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీశారు. సభలో ప్రవేశపెట్టిన తీర్మానం ప్రభుత్వం చెబుతున్నట్లు అభినందన తీర్మానం గాదనీ. అది అభిశంసన తీర్మానమని ఆయన అన్నారు. ప్రసంగంలోని కొన్ని భాగాలను వదలిపెట్టి చదివే హక్కు గవర్నరుకున్నదని ఆయన అన్నారు.

అభినందన తీర్మానం వున్నదున్నట్లుగా ఆమోదించటంలో ఎలాంటి హాని లేదని సభాధ్యక్షుడు రూలింగ్ ఇచ్చారు.

బెంగాల్ కార్మిక మంత్రితో శ్రీ డాంగే భేటీ

కలకత్తా, మార్చి 12

ఎ. ఐ. టి. యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే ఇటీవల ఎత్తివేయబడిన బెంగాల్ ఐక్యసంఘటన కార్మిక శాఖమంత్రిని కలుసుకొని మధ్యంతర ఎన్నికల అనంతరం కార్మిక పరిస్థితిని గూర్చి చర్చించారు. కార్మికమంత్రి శ్రీ కృష్ణపాద ఘోష్‌కు శ్రీ డాంగే కేంద్ర ఎ. ఐ. టి. యు. సి గావించిన ముసాయిదా ప్రతిని అందజేశారు.

మెజారిటీ గల ట్రేడ్‌యూనియన్ల గుర్తింపును రహస్య బాలట్ విధానం ద్వారా నిర్ధయించాలని చట్టబద్ధంగానించే విషయంపై ఈ ముసాయిదా రూపొందింపబడింది

కార్మికమంత్రితాను ఎ. ఐ. టి.యు. సి, బెంగాల్‌కమిటీ మెమొరాండంతో ఎదురు చూస్తున్నానని అనంతరం చట్టం ఏర్పరచే విషయం మంత్రివర్గముందు ఉంచుతానని అన్నారు.

పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రధానంగా శ్రామికవర్గం ప్రాతిపదికపై ఏర్పడిందనీ, ఈ విధంగా చట్టాన్ని గావించి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలవాలనీ శ్రీ డాంగే అభిప్రాయపడ్డారు.

ఎ. ఐ. టి. యు. సి. హెచ్. ఎం, ఎస్. యు. టి. యు. సి. హెచ్. ఎమ్. పి. తదితర పాలా జాతీయ కార్మిక ఫెడరేషన్‌ల సంయుక్త ఆధ్వర్యాన పార్లమెంటుకు సమర్పించిన పిటిషన్ ప్రతినికూడా శ్రీ డాంగే మంత్రికి అందజేశారు.

శ్రీ ఘోష్ ఆ పత్రంలోని విషయాలను మంత్రివర్గంతో చర్చించేందుకు అంగీకరించారు.

మార్చి 8 న జరిగిన ట్రేడ్‌యూనియన్ కార్యకర్తల సభలో శ్రీ డాంగే ప్రసంగిస్తూ పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పాటు దృష్ట్యా ట్రేడ్‌యూనియన్ విధులూ, ట్రేడ్‌యూనియన్ హక్కులపై కేంద్రం దాడులు తదితరాలను వివరించారు.

హుబ్లీ పోలీసు కాల్పులపై విచారణ

హుబ్లి మార్చి 12

గత శనివారం హుబ్లిలో జరిగిన పోలీసు కాల్పులపై విచారణజరిపే నిమిత్తం ధార్వార్ జిల్లామేజిస్ట్రేట్ ఒకఅసిస్టెంట్ కమీషనర్‌ను, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌ని నియమించటం జరిగింది.

నాలుగో ప్రణాళిక వాయిదా జరుగదు

రాజ్యసభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డిమాండ్ చేసినట్లు నాల్గవ ప్రణాళికను ఒక ఏడాది పాటు వాయిదావేసే అభిప్రాయం ఏదీలేదని ప్రధాని శ్రీమతి గాంధి నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు సమాధానం చెబుతూ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్రణాళిక అవసరాలను గూర్చి వివరంగా అధ్యయనం గావించేందుకు వీలుండేందుకు పై విజ్ఞప్తి గావించిందని అమె తెలిపారు.

విజ్ఞప్తిని అంగీకరించడానికి ఎంత మాత్రమూ జరగదనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలకు తగు ప్రాధాన్యత ఇచ్చి పరిశీలించటం జరుగుతుందనీ ప్రధాని చెప్పారు.

రాష్ట్రాలకు ఆర్థికఅధికారాలు

రాష్ట్రాల రెవిన్యూ అదాయాలలో 7 వేల కోట్ల రూపాయల లోటు ఉందన్న ఆర్థిక కమిషన్ అందనను ప్రస్తావిస్తూ శ్రీ భూపేష్ గుప్తా రాష్ట్రాలకు మరిన్ని ఆర్థిక అధికారాలు ఇవ్వటం ద్వారా మాత్రమే ఈ సమస్య పరిష్కరింపబడు తుందని అన్నారు.

"మనమంతా రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనే కోరుకున్నాం. అయితే ఆ అభివృద్ధి సమైక్యతమొత్తంపైఅభివృద్ధి ప్రాతిపదికపైనే సాధ్యపడుతుంది. కాబట్టి రాష్ట్రాలు అభివృద్ధి సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలి" అని ప్రధాని అన్నారు.

తమిళనాడ్ రాష్ట్ర ప్రణాళికవల్ల కేంద్రం సవతితల్లి విధానం అవలంబిస్తున్నదన్న అభిప్రాయం తమిళనాడ్‌లో పెరుగుతున్నదని శ్రీ తిరైవిల్లాలన్ అన్నారు. ప్రధాని సమాధానమిస్తూ ఇది సవతితల్లుల పై అనుసందాన మాత్రమేనని. వారు అందరు శిశువులపట్ల బాగానే ప్రవర్తించాలని అన్నారు. కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రభుత్వాలైన రాష్ట్రాలనుండి ఇవే ఫిర్యాదులు వస్తున్నాయని దీనికి ప్రాథమిక కారణం పరిమితమైన వనరులేనని అన్నారు.

కేంద్ర సహాయం విషయం నిర్ణయించిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలలో పశ్చిమ బెంగాల్ పాల్గొనలేదు కాబట్టి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తన అభిప్రాయాలు వ్యక్తపరచడానికి అవకాశం యివ్వబడుతుందాఅని శ్రీ చిత్తా బాసు ప్రశ్నించారు. తప్పక ఇవ్వబడుతుందని ప్రధాని జవాబిచ్చారు. ప్రణాళిక విధానం తరచుగా మారుతున్న దృష్ట్యా ఆర్థిక అధికారాల వికేంద్రీకరణను ప్రభుత్వం పరిశీలిస్తుందా అని శ్రీ జి. మురహరి ప్రశ్నించారు.

అలాటి పథక మేదీ పరిశీలనలో లేదని ప్రధాని అన్నారు. దీనికి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలో అతిక్రమణలో కూరుకున్న ప్రాజెక్టులను కేంద్రాన్ని తీసుకోవల్సిందిగా వత్తిడి చేస్తున్నాయని తెలియపరిచారు.

1967-68 లో దొంగ రవాణాలు

హైదరాబాద్, మార్చి 13

రాష్ట్రశాసనసభలో శ్రీమతి ఈశ్వరీబాయి ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి రాజు సహకారి కార్యకలాపాలను గురించి క్రింది సమాచారాన్ని సభ ముందుంచారు.

1967 నుండి 1968 వరకు 1468 మందిని పట్టుకొన్నారని, 1292 మందిపై నేరాలు మోపటం జరిగిందని, వారిలో 688 మందిని దోషులుగా నిర్ధారించటం జరిగిందన్నారు.

68 ఏప్రిల్ 1వ తేదీ నుండి 68 నవంబరు 30వ తేదీ వరకు 1514 మందిని పట్టుకున్నారని, 623 మందిపై నేరాలు మోపటం జరిగిందని వారిలో 147 మందిని దోషులుగా నిర్ధారించటం జరిగిందన్నారు.

67 నుండి 68 వరకు 759 మంది అక్రమ రవాణాదారులనుపట్టుకున్నారని,756మందిపై నేరాలు మోపటం జరిగిందని, వారిలో 423 మందిని దోషులుగా నిర్ధారించారన్నారు.

68 ఏప్రిల్ నుండి నవంబరువరకు 834 మంది అక్రమ రవాణాదారులను పట్టుకున్నారని, 372 మందిపై నేరాలు మోపటం జరిగిందని, వారిలో 43 మందిని దోషులుగా నిర్ధారించారన్నారు.

67 నుండి 68 వరకు 41.707 క్వింటాళ్ళ ధాన్యాన్ని 4.870 క్వింటాళ్ళ బియ్యాన్ని పట్టుకున్నారని వాటిలో 1.337 క్వింటాళ్ళ ధాన్యాన్ని, 631 క్వింటాళ్ళ బియ్యాన్ని ప్రభుత్వం స్వాధీనము చేసుకొన్నట్లు తెలిపారు.

68 ఏప్రిల్ 1 నుండి నవంబరు 30 వరకు 43.350 క్వింటాళ్ళ ధాన్యాన్ని, 24.533 క్వింటాళ్ళ బియ్యాన్ని పట్టుకున్నట్లు వాటిలో 2.811 క్వింటాళ్ళ ధాన్యాన్ని, 1.700 క్వింటాళ్ళ బియ్యాన్ని ప్రభుత్వం స్వాధీన పరచుకొన్నట్లు తెలిపారు.

1973-74 నాటికి ఎరువులలో స్వయం సమృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 13

భారతదేశం నత్రజని ఎరువుల విషయంలో 1973-74 నాటికి స్వయంసమృద్ధి సాధించగలదనే ఆశాభావాన్ని పెట్రోలియం రసాయనాల మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నిన్న వ్యక్తపరిచారు. భారతదేశానికి ఈ సంవత్సరం 17లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయని, 1970-71 నాటికి 24 లక్షల టన్నులు అవసరమవుతా యన్నారు.

నాలుగవప్రణాళికలో ఎరువుల ఉత్పత్తిపై ప్రణాళికా సంఘం సభ్యులతో నిన్న చర్చలు జరిపారు.

సోవియట్-అమెరికా స్నేహం చిన్న రాజ్యాలకు ప్రమాదమట

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఆరోపణ

బెల్గ్రేడ్, మార్చి 13

అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య స్నేహ సంబంధాలు చిన్న రాజ్యాల భద్రతకు ప్రమాదకరమని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ జోసఫ్ టిటో నిన్న ఆరోపించారు.

అగ్రరాజ్యాలమధ్య ప్రత్యక్ష సంప్రదింపుల ప్రయత్నాలు, ప్రత్యేకించి చిన్న, మధ్యరకం రాజ్యాల ప్రయోజనాలకు ప్రమాదకారి అయ్యే అవకాశ మున్నందున ఆ దేశాలలో ఆందోళన పెరుగుతున్నదని మార్షల్ టిటో నిన్న యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభలో విధాన ప్రకటనచేస్తూ చెప్పారు.

అటువంటి విధానాన్ని అనుసరిస్తున్న కొన్ని అగ్రరాజ్యాలు మనలను శాంతికి లేదా స్థిరత్వానికి సన్నిహితంగా తీసుకు రావడం లేదని, అలాగే చిన్నరాజ్యాల భద్రతకు హామీ ఇవ్వడం లేదని ఆయన అన్నారు.

నేటి ప్రపంచం దానికున్న అవకాశాలు అవసరాలతో కూటములు ఏర్పడ్డా 20 సంవత్సరాల క్రితం మాదిరిగా లేదన్నారు.

మొత్తం 70 వేల పదాలతోవున్న టిటో విధాన ప్రకటనను మహాసభ ప్రతినిధులకు అందజేశారు.

అంతర్జాతీయ సంబంధాలలోబలప్రయోగం తీవ్రతరం కావడాన్ని ప్రపంచం ఎదుర్కొంటూన్నదని ఆయన హెచ్చరించారు. వివిధ రకాల వత్తిళ్ళు ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం, సైనిక జోక్యాలు, స్థానికయుద్ధాల రూపంలో ఈ ప్రమాదకరమైన అలవాటు ప్రతిబింబిస్తున్నదని చెప్పారు.

అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న అత్యంత క్రూరమైన యుద్ధాన్ని అమెరికా వియత్నాం ప్రజలపై విధించిందని అన్నారు. వియత్నాం ప్రజల స్వాతంత్ర్యం కొరకు, స్వేచ్ఛకొరకు జరుపుతున్న పోరాటం సామ్రాజ్యవాదుల దురాక్రమణ విధానంపై బ్రహ్మాండమైన ప్రతిఘటనను చిహ్నమని టిటో అన్నారు.

పారిస్ శాంతి చర్చలకు ప్రస్తావిస్తూ, వియత్నాం యుద్ధానికి రాజకీయ పరిష్కారాన్ని కనుగొనే దిశగాఇది తొలిపొరిగా చిత్తశుద్ధితో జరుగుతున్న చర్య అన్నారు.

వియత్నాంలో శాంతి సాధనకు స్వతంత్ర తటస్థ ప్రజాతంత్ర దక్షిణ వియత్నాంను నెలకొల్పడమే మార్గమని ఆయన పునరుద్ఘాటించారు.

రాజా నరేష్‌సింగ్ ప్రమాణ స్వీకారం

భోపాల్, మార్చి 13

సంయుక్త విధాయక్‌దళ్ ప్రతినిధి సారంగర్ రాజా నరేష్ చంద్ర సింగ్‌ను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేయించారు.

గవర్నరు శ్రీ రెడ్డి తీవ్ర అస్వస్థుడుగా వున్న కారణంచేత ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఆయన స్వగృహంలోజరిపించారు.

రాజా నరేష్ చంద్రసింగ్‌తో బాటు ఎస్. వి. డి. నాయకురాలు రాజమాత విజయరాజే సింధియా కూడా రాజభవన్‌కు వచ్చారు.

గ్వాలియర్‌లో గతరాత్రి తాను జ్యోతిష్కులతో సంప్రదించి, ప్రమాణ స్వీకారానికి ఉదయం 11.30 లకు ముహూర్తం బాగుంటుందని సూచించినట్టు గ్వాలియర్ రాజమాత పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు.

భారత్‌కు 90 వేల టన్నుల గోధుమలు

పశ్చిమ జర్మనీ మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 12

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం 90 వేల టన్నుల గోధుమలు లేదా గోధుమపదార్థాలను భారత దేశానికి సహాయంగా యివ్వనున్నది.

యూరోపియన్ ఆర్థికమండలి మంత్రిత్వ సమితి 1969 మార్చి 2 వ తేదీన గైకొన్న నిర్ణయానుసారం ఈ సహాయం మంజూరు చేయబడింది.

ఈ గోధుమల మొత్తంవిలువ దాదాపు రు. 4.3 కోట్లు వుంటుంది.

జెకోస్లోవేకియా ప్రధాని మాస్కో ఆగమనం

న్యూఢిల్లీ, మార్చి 13

జెకోస్లోవేకియా ప్రధాని ఆల్డ్రిచ్ సెర్నిక్ మాస్కో చేరుకున్నట్టు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

సెర్నిక్ పర్యటన లక్ష్యాన్ని గురించి టాస్ వివరాలు ప్రకటించలేదు.

సెర్నిక్‌కు విమానాశ్రయంలో ప్రధాని కోసిగిన్ ప్రభృతులు స్వాగతం యిచ్చినట్లు వార్తాసంస్థ పేర్కొంది.

రాయలసీమ శాసన సభ్యుల సమావేశం

హైదరాబాద్, మార్చి 13

రాయలసీమలోని కరవు పరిస్థితులు, సహాయ కార్యక్రమాలను గూర్చి చర్చించటకు రాయలసీమకు చెందిన శాసన సభ్యుల సమావేశం మార్చి 16 న యిక్కడ జరుగుతుంది.

మార్చి 4 న జరిగిన రాయలసీమ శాసన సభ్యుల సమావేశం. ఈ సమావేశానికి ఎలాంటి సంబంధం లేదని తెలియజేశారు.

చైనా దౌత్యాధికారికి భారత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 13

భారతదేశ ఆంతరంగిక వ్యవహారాలలో చైనా దౌత్యకార్యాలయ సిబ్బంది జోక్యం చేసుకుంటున్నదని, వాటిని ఆరికట్టవలసిందిగా భారత విదేశాంగశాఖ వ్యవహారాల మంత్రిత్వశాఖ చైనా రాయబార కార్యాలయ దౌత్య అధికారిని నిన్న హెచ్చరించింది.

భారత అంతరంగిక వ్యవహారాలలో చైనాదౌత్యకార్యాలయసిబ్బంది జోక్యం చేసుకోవడం దౌత్య సాంప్రదాయాలను ఉల్లంఘించడమేనని చెప్పారు.

చైనా దౌత్య కార్యాలయ సమాచార అధికారి ఇటీవల కేరళకు చెందిన శ్రీ బాల కృష్ణన్ అనే వ్యక్తికి రెండు లేఖలను వ్రాసిన చర్యలను ప్రస్తావిస్తూ ఈ హెచ్చరిక చేయబడింది.

టిబెట్ విషయమై సోమవారంనాడు రాజధానిలో వార్షికోత్సవంవల్ల చైనా దౌత్యాధికారి నిరసన తెలిపినట్లు తెలియవచ్చింది.

మెదక్ మునిసిపల్ చైర్మన్‌గా రామకిషన్ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 13

మెదక్ పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా ఐక్యసంఘటన అభ్యర్థిగా శ్రీ రామకిషన్ (మార్క్సిస్టు) ఎన్నికైనారు. శ్రీ రామకిషన్ శ్రీ సిద్దిరామరెడ్డిని రెండు వోట్ల తేడాతో ఓడించారు.

కొండా లక్ష్మణ్ కారు నిలిపివేత

హైదరాబాద్, మార్చి 13

రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కారును, శాసన సభ్యుల బస్సును ప్రత్యేక తెలంగాణా వాదులైన విద్యార్థులు నేడు ఆపివేశారు.

శాసనసభ్యుల బస్సును, శాసన సభ్యుల క్వార్టర్ల వద్ద విద్యార్థులు నిలిపివేశారు.

తెలంగాణా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ కారును ఆయన ఇంటివద్ద నిలిపి వేశారు.

కొందరు విద్యార్థులను పోలీసులు నిర్బంధించిన తరువాతగాని శాసనసభ్యుల బస్సు ముందుకు కదలలేదు. శ్రీ కొండా లక్ష్మణ్ క్రిందికి దిగి శాసనసభకు నడిచి బస్సులు దేరగా ఆయనతో విద్యార్థులు వాదనలు జరుపుతూ సాగారు.

కొన్ని హైస్కూళ్ళు,కొన్నికళాశాలలు పాక్షికంగాపనిచేస్తున్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రం విద్యార్థులు హాజరు కాలేదు.

మూడు హైస్కూళ్ళవద్ద విద్యార్థులు దళవారీ నిరాహారదీక్ష సాగుతోంది. బస్సులపైన విద్యార్థులు నినాదాలు వ్రాశారు. పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను అడ్డగిస్తున్న విద్యార్థులను పోలీసులు నిర్బంధించారు.

విద్యార్థులచే రెవిన్యూ మంత్రి ఘెరావ్

హైదరాబాదు మార్చి 12

ప్రత్యేక తెలంగాణాను కోరుతూన్న విద్యార్థులు కొందరు నేడు రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి రాజును ఘెరావ్ చేశారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

మంత్రి ఈ పనిచేసి వ్యాఖ్యానించటానికి తిరస్కరించారు. తమ కార్యక్రమంలో భాగంగా అందరు తెలంగాణా ప్రాంత మంత్రులు రాజీనామా చేయాలని కోరుతూ వారిని ఘెరావ్ చేయవల్సినని విద్యార్థులు పత్రికల వారికి తెలిపారు.

పెద్దకు పాఠశాలలో, కళాశాలల విద్యార్థులు నేడు తరగతులకు గైర్‌హాజరయ్యారు.

బీహార్ గవర్నర్ తొలగింపుకై డిమాండ్

పాట్నా, మార్చి 13

బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోను వెంటనే తొలగించవలసిందిగా డిమాండ్‌చేస్తూ ఎస్.ఎస్.పి. జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎం. ఎల్. సి., శ్రీ బోలా ప్రసాద్ సింగ్ నిన్న భారత రాష్ట్రపతికి ఒక తంతి పంపారు.

బీహార్‌లో మంత్రివర్గస్థాపనపై పలుకొన్ని జ్ఞప్తి చేసిన గవర్నర్ ఒక మైనారిటీ ప్రభుత్వాన్ని నెలకొల్పి ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని పమ్ముచేశారని శ్రీ సింగ్ తంతిలో పేర్కొన్నాడు. శ్రీ సింగ్ మాజీ స్థానిక స్వపరిపాలనా మంత్రి.

డా॥ సత్యనారాయణ శర్మచే నిరాహారదీక్ష ప్రారంభం

విశాఖలో

విశాఖపట్నం, మార్చి 13

డాక్టర్ సి. సత్యనారాయణశర్మ నేటి ఉదయం నుంచి రెండు రోజులపాటు నిరాహారదీక్ష ప్రారంభించారు.

హౌస్‌సర్జన్లు సమ్మె కొనసాగిస్తున్న కారణంగాఆస్పత్రులలోప్రస్తుతం వున్నఅసిస్టెంటు హౌస్‌సర్జన్లు తీవ్రమైనపని తాకిడిని తట్టుకోలేక పోతున్నారని. అందుచేత అత్యవసర ఆపరేషన్లు, ప్రమాదకరమైన కేసులను మాత్రం చేయకోనేటట్టుగా కింగ్‌జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉత్తర్వులు జారీ చేయాలని విశాఖజిల్లా సివిల్ అసిస్టెంట్ సర్జన్ల యూనియన్ కార్యవర్గం నిన్న ఒక తీర్మానం చేసింది.

ఈ విషయంపై సత్వరచర్యలు తీసుకోవలసిందిగా తీర్మానంలో డిమాండ్ చేశారు.

హౌస్ సర్జన్లు సమ్మె కొనసాగిస్తుండటం వల్ల పనికి ఎంతో ఆటంకం కలుగుతున్నట్టు కొంతమంది అసిస్టెంట్ సర్జన్లు నాలుగురోజుల క్రితం విశాలాంధ్ర విలేకరికి తెలియ జేశారు. ఈ విషయంపై రిపోర్టు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై అర్.ఎం.ఓ.ను మా విలేకరి ప్రశ్నించగా, తనకు అటువంటి రిపోర్టు అందలేదని త్రోసిపుచ్చారు.

అంత ప్రమాదంకాని కేసులను చేయకోవద్దని తెలియచేసినట్టు ఆర్.ఎం.ఓ. పేర్కొన్నారు.

హైద్రాబాద్‌లో ఇటీవల పోలీసులు జరిపిన అత్యాచారాన్ని సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కార్యవర్గం తీవ్రంగా ఖండించింది.

హౌస్ సర్జన్ల సంఘం ఖండన

ఆంధ్ర మెడికల్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ సర్జన్ల, పోస్టు గ్రాడ్యుయేట్ల, హౌస్ సర్జన్ల సంఘం, వైద్య విద్యార్థుల, హౌస్ సర్జన్లపై మొన్న హైదరాబాద్‌లో పోలీసులు జరిపిన అమానుషత్వాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే విచారించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాయి. సంయుక్త పత్రికా ప్రకటనపై విశాఖ జిల్లా సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం కార్యదర్శి డాక్టర్ టి. ఇ. శేషాచారి పోస్టుగ్రాడ్యుయేట్ సంఘ అధ్యక్షుడు డా. కె. వి. జె. కె. తిలక్, కార్యదర్శి డాక్టర్ సి. స్టాలిన్, హౌస్ సర్జన్ల సంఘం అధ్యక్షుడు డాక్టరు వి. జి. రామశాస్త్రి, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణశర్మ ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రామచంద్రరావు సంతకాలు చేశారు.

హౌస్‌సర్జన్ల, వైద్య విద్యార్థుల ప్రదర్శన

స్టైపండ్‌ను పెంచాలని, డిమాండ్ చేస్తూ, పోలీసుల దౌర్జన్యాలను ఖండిస్తూ ప్లేకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ నేడు విశాఖపట్నంలో హౌస్‌సర్జన్లు, వైద్యవిద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

గుంటూరు వైద్యకళాశాల విద్యార్థుల సమ్మె

హౌస్‌సర్జన్లకు సంఘీభావం

గుంటూరు, మార్చి 13

గుంటూరు హౌస్‌సర్జన్లు తమన్యాయమైన డిమాండ్ల సాధనకై జరుపుతున్న సమ్మెను నేడుకూడ జయప్రదంగా కొనసాగిస్తున్నారు.

హౌస్‌సర్జన్ల ఆందోళనపట్ల సంఘీభావాన్ని వ్యక్తపరుస్తూ గుంటూరు వైద్యకళాశాల విద్యార్థులు నేడు ఒకరోజు నిరసన సమ్మెను నిర్వహించారు.

హైదరాబాదుల

మితిమీరుతున్న ఫారెస్టు అధికారుల దురాగతాలు

సిర్పూర్ తాలూకాలో రైతుల పంటలు అక్రమంగా జప్తులు; వెంటనే పరిశీలించి బాధ్యులయిన వారిని కఠినంగా శిక్షించాలని రైతు నాయకుల విజ్ఞప్తి

కాగజ్‌నగర్, మార్చి 13

ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ తాలూకా కోయ, గోండు, రైతులపై ఫారెస్టు అధికారుల దురాగతాలు మితిమీరి పోతున్నాయని, తేకంగూడెం, రణవెల్లి గ్రామాల్లో అక్రమంగా రైతుల పంటలను జప్తు చేయటం, రైతులను కొట్టడంలాంటి చర్యలపై సత్వరమే పరిశీలన జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎం. తిరుపతిరావు, తాలూకా రైతు నాయకులు శ్రీ జి, మొండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

వారి విజ్ఞప్తిలో యింకా యిలా తెలియజేశారు:

సిర్పూర్ తాలూకాలోని ఆదివాసి, కోయ, గోండు తదితర రైతులపై ఫారెస్టు శాఖకు చెందిన చౌకీదార్లు, నేరెదార్లు, రేంజర్ విత్యం ఏదోఒక రూపంలో దౌర్జన్యాలుచేస్తూ, అన్యాయంగా వందలాది రూపాయలు పెనాల్టీలంటేరిట కనీసం నోటీసులైనా యివ్వకుండా వసూలు చేస్తున్నారు. వసూలుచేసిన డబ్బుకు సరియైన విధంగా రశీదులుకూడా యివ్వడంలేదు. రైతుల పంటలను జప్తులు చేయడం, వారు సాగించే ఆక్రమాలకు తోడ్పాటు యివ్వని రైతులను చిత్రహింసల పాల్చేయడం జరుగుతుంది.

ఫారెస్టు అధికారుల అక్రమార్జన

అంతేకాకుండా అడవినంతా తమ స్వంత ఆస్తుల్లాగా అడవి కంట్రాక్టర్లకు విక్రయించుకుంటూ వేలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు. ఈ విషయాలపై అధికారులకు ఆయా గ్రామాల రైతులు, ప్రజా నాయకులు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నప్పటికీ ఫలితం శూన్యంగా ఉండడంచేత, ఈ మధ్యన చౌకాదార్లు, నేరేదార్ల దౌర్జన్యాలు మరీ హెచ్చరిల్లి పోయాయి. తేకంగూడెం, రణవెళ్లి గ్రామాలకు చెందిన ఆదివాసి రైతులు గత 24 సంగల నుండి పోడ్యం చేసుకునే భూమిలోని తొన్న పంటను, కట్టెపైననే ఉన్న కంకితో కల్సిన 120 బండ్లజొన్నను గత నెల 11 వ తారీఖున అధ్యక్షి నేరెదార్ అయిన రంగయ్య ముందు నోటిపైన ఇవ్వకుండాఅకస్మాత్తు జప్తుచేశారు జప్తు చేసిన దానికి రశీదు ఇవ్వలేదు. కొద్దినిదాలు అనంతరం 60 బస్తాల తొన్నలు, 5 వేల రూపాయల విలువచేసే చొప్ప పూర్తిగానాశన మయ్యేప్రమాద మున్నదని రైతులు భయాందోళనలు చెందుతున్నారు. ఈలాగే జజ్జరిపెల్లి సీ పెల్లి గ్రామాలలో కూడా వీరి దౌర్జన్యాలు మితిమీరి పోతున్నవి.

విచారణకు డిమాండ్

అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ, అమాయక ప్రజలను చిత్రహింసలకు గురిచేస్తూ, మరొక వైపు ఆడవినంతా నాశనం చేస్తూ ప్రభుత్వం కన్ను కప్పి తిరుగుతున్న మొత్తం తాలూకాలోని ప్రతి చౌకీదారు నేరెదార్, రేంజర్ లపై రక్షణ మే పరిశీలను జరిపించాలని పై పాశవిక చర్యలలో పాల్గొన్న బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని, శ్రీ తిరుమలరావు, శ్రీ మొండి ఒక ప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు.

తిరువూరులో జూనియర్ కాలేజి నిర్మాణావకాశాలు

తిరువూరు, మార్చి 13

తిరువూరులో; జూనియర్ కాలేజీ నిర్మాణావకాశాలను పరిశీలన చేసిన ఆంధ్ర విశ్వవిద్యాలయ కృష్ణా జిల్లా కమిషన్ వారు కాలేజి యేర్పాటుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈ కాలేజి నిర్మాణానికి అవసరమైన సూచనలు కమీషన్ వారు సూచించడం జరిగింది.

ఈ సంవత్సరం కాలేజి ప్రారంభించేందుకు వెనువెంటనే అవసరమైన లేబరేటరీ, లైబ్రరీకి గాను రు. 1½ లక్షలు సేకరించవలసి వుంది. అనంతరం సంవత్సరంలోగా అన్ని హంగులతో కూడిన కాలేజి నిర్మాణానికి మరొక లక్షన్నర రూపాయలు, 20 ఎకరముల స్థలము అవసరమై వున్నది.

కమీషన్ వారి సూచనల దృష్ట్యా స్థలాన్ని విడిని సేకరించుటకు ఈ నెల 9 వ తేదీన తిరువూరులో శ్రీ పేట బావయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. చర్చల అనంతరం తాలూకాలో వివిధ గ్రామాల, ప్రాంతాల ప్రాతినిధ్యం వహించే 75 మంది సభ్యులతో ఒక విస్తృత కమిటిని ఎన్నుకొనుట జరిగింది.

యీ కమిటీ: కాలేజీ నిర్వహణకుగాను అవసరమైన భైలాన్‌ను తయారు చేసేందుకు శ్రీ గోపాల నాగేశ్వరరావు ఎన్వీకేటుగాను కన్వీనర్‌గా 6 గురితో ఒక కమీషన్ యెన్నుకోబడింది. (వి వి)

పెద్దాపురంలో విద్యుద్దీపాల స్థితి

పెద్దాపురం, మార్చి 13

పెద్దాపురంలో సుమారు 400 విద్యుద్దీపాలున్నాయి. కానీగృహాల్లోవున్న దీపాలురోజుకు 28 సార్లు ఆరిపోతూ వున్నాయి. వీధిదీపాలన్నాయంటేఅమదుం దీపాలకంటే హీనంగా వెలుగుతూ వున్నాయి.

విద్యుత్‌శాఖవారు యింతవరకు ప్రజల యిబ్బందులను గమనించినట్లు లేదు. కనుక పై అధికార్లు వెంటనే కలుగజేసుకొని సక్రమంగా విద్యుత్ సప్లయి అయ్యేలా తగిన చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక 8 వ మహాసభ

నెల్లూరు, మార్చి 13

నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక 8 వ మహాసభ యీ నెల 23 వ తేదీన నెల్లూరు టౌన్ హాలులో జరుగుతుంది.

సభకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య అధ్యక్షత వహిస్తారు. సభకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి ప్రారంభిస్తారు.

సభలో శ్రీయుతులు పరుచూరు రామకోటయ్య, తేరే రాయన్న, ఎం. చిదంబరం, కె. రాములు, షేక్ ఖాసింలు ఉపన్యసిస్తారు.

శాంతి భద్రతలపై ముఖ్య మంత్రి ప్రకటన

శుక్రవారం: శాసనసభలో

హైదరాబాద్, మార్చి 12

శుక్రవారం, మార్చి 14 వ తేదీన బడ్జెట్ పద్దులపై చర్చకు జవాబిచ్చే సందర్భంలో రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిపై ఒక ప్రకటన చేయవలసిందిగా స్పీకర్ చేసిన సూచనకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో అంగీకరించారు.

తెలంగాణాలోని కళాశాల లన్నింటిలోను సార్వత్రిక సమ్మె జరుగుతున్నదన్న విషయాన్ని శ్రీ కె. ప్రభాకరరావు (పి. సి. పి) ప్రభుత్వ దృష్టికి తెస్తూ, తరగతులకు హాజరు కాగోరే విద్యార్థులకు ప్రభుత్వం తగు రక్షణ నిస్తుందా అని అడిగారు.

తమ చదువును కొనసాగించాలని కోరుకునే విద్యార్థులందరికీ సకల విధాల రక్షణ ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

ప్రతిపక్ష నాయకుడు తదితరుల తీర్మానానికి జవాబిచ్చే సందర్భంలో శాంతి భద్రతల పరిస్థితిని ముఖ్యమంత్రి ప్రస్తావించనందున బడ్జెట్‌పై చర్చకు జవాబిచ్చే సందర్భంలో ఒక ప్రకటన చేయవలసిందిగా స్పీకర్ సూచించారు. అందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

పోలీసులు విద్యార్థులకు రక్షణ నివ్వడానికి మారుగా పాఠశాల అవరణలలోనే విద్యార్థులను దాడుతున్నారని రిపబ్లికన్ సభ్యులు అన్నారు.

రాజమండ్రిలో పెరిగిన ఆహారధాన్యాల ధరలు

1969 సం॥ జనవరి మొదటివారంనుండి 10-3-69 తేదీనాటికి విపరీతంగా పెరిగిపోయిన ఆహార ధాన్యాల ధరలు

సరుకు	తూకం	జనవరి 8 వ తేదీ ధర రూ.	మార్చి 10 వ తేదీ ధర రూ.
కందులు	100 కె. జి.	66.00	84.00
పప్పుపెసలు	100 ,,	96.00	114.00
మినుములు	100 ,,	95.00	105.00
పచ్చజొన్నలు	100 ,,	49.00	55.00
బియ్యపు జొన్నలు	100 ,,	54.00	64.00
గంటెలు	80 ,,	37.00	50.00
చోళ్లు	80 ,,	35.00	42.00
తొలకరి నువ్వులు	75 ,,	112/- 128/-	150.00
ఆవాలు	75 ,,	119.00	120.00
ఉలవలు	100 ,,	52.00	62.00
కుంకుళ్లు	50 ,,	24.00	36.00
దనియాలు	40 ,,	52.00	65.00
శనగపప్పు	100 ,,	95.00	105.00
పెసరపప్పు	100 ,,	125.00	140.00
మినపపప్పు	100 ,,	92.00	140.00
వేరుశనగనూనె	15 ,,	50.50	63.00
మిర్చి	10 ,,	15/- 19/-	30/- 35/-
నువ్వులనూనె	10 ,,	52.00	55.00

బియ్యం, కిరసనాయిలు, సిగరెట్లు, ఇంకా ఇతర వస్తువుల ధరలు పెరిగిపోయాయి.

ఆసుపత్రులలో పని కుంటుపడ లేదనడం కేవలం బుకాయింపే

(4 వ పేజీ తరువాయి)

ఉదాహరణకుఎమర్జెన్సీ కేసుకింద చేర్చబడిన ఒక పేషెంట్ బ్లడ్‌ప్రెషర్ 2 వ తేదీనుండి ఇంతవరకు తీసినట్లు, బి.పి. మెయింటెనెన్సు రిజిస్టరులో లేదు. బి. పి. తీరాలోలేకో లెయడు. ఆ రోగి రోగ లక్షణాల ననుసరించి ప్రతిరోజూ, ప్రతి నాల్గుగంటలకు ఒకసారి బి. పి. తీయవలసి వుంటుందని అక్కడ డాక్టర్ చెప్పారు.

ఒక పేషెంటుకు నిన్న కొన్ని పరీక్షలు చేస్తామని చెప్పారు, (యూరిన్, మోషన్ తదితరాలు) 12 గంటలదాకా అలా చెప్తూనే వున్నారు. చివరకు ఈరోజు సాధ్యంకాదని చెప్పివేశారట. ఆ రోగి చాల బాధపడుతూ ఈ విషయాన్ని చెప్పాడు. ఇంకా ఇలా అన్నారు: "ఆ మూలవుక్కరోగి రాత్రంతా బాధతో కేకలువేస్తూ వున్నాడు. ఆయన గొడవ పట్టించుకున్నవారు లేరు" ఉన్న నిబ్బందిఅంతా అంతకన్నా ప్రమాదంగావున్న కేసువద్ద కూర్చున్నారు.

'శామ్యూల్ అనే రోగి నాల్గు, ఐదు రోజులక్రితం ఒక రాత్రి మరణించాడని, ఆ రోగి మరణించిన తర్వాత ఎప్పటికోగాని డాక్టర్లకు తెలియ రాలేదని' అన్నారు.

రోగుల అవస్థలు

మొత్తంమీద పరిస్థితినంతా పరిశీలిస్తే ఈ క్రింది నిర్ధారణలకు రావచ్చు. హౌస్ సర్జన్ సమ్మె వలితంగా ఆస్పత్రిలో పని భారం కుంటుపడింది. ఆస్పత్రిలోఉన్న పేషెంట్లకు 'న్యాయం' చేకూరటంలేదు. నాన్ ఎమర్జెన్సీ కేసులన్నీ వంపివేయ బడుతున్నాయి. ఆడ్మిషన్లపై ఆంక్షలు విధించబడినాయి. ఎన్నడూలేనిది పడకలు ఖాళీగా వుంటున్నాయి. ఔట్ పేషెంట్లకు సకాలంలో సరియైన వైద్యచికిత్స లభించటంలేదు. రోగనిర్ణయానికి ముందు చేయవలసిన పరీక్షలు సక్రమంగా, సకాలంలో జరగటంలేదు.

అవరణలో డాక్టర్లు చేయవలసిన పనిని నర్సింగ్‌స్టాఫ్, నర్సింగ్‌స్టాఫ్ చేయవలసిన పనిని వార్డుబోయ్‌లు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వార్డుబోయ్‌లే ఇంజక్షన్స్ ఇస్తున్నారంటే ఆశ్చర్యపడనవసరంలేదు.

హౌస్ సర్జన్ల సమ్మె ప్రారంభం తర్వాత సంభవించిన మరణాలను పరిశీలిస్తే, అన్నీ కాకపోయినా, కొన్నింటిలోనైనా సకాలంలో డాక్టర్లు పేషెంట్లకు అటెండ్ అయివున్నట్లయితే, మరణాలు సంభవించి వుండేవికావని చెప్పవచ్చు. "హౌస్ సర్జన్లు డ్యూటీలో ఉన్నప్పుడుమాత్రం మరణాలు సంభవించలేదా?" 'కాలం తీరిపోయే వాళ్ళను ఏంచేస్తాం' అని ప్రశ్నలకు యిక్కడ సమాధానం చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. సకాలంలో జరగవలసిన పరీక్షలుగానీండి, చికిత్సకానీండి సక్రమంగాజరుగుతున్నాయా? అలా జరగకపోవటానికి హౌస్ సర్జన్ల సమ్మెకు సంబంధం లేదా? అనే దానిపైననే సమ్మెవల్ల ఆస్పత్రి పని కుంటుపడిందా లేదా అనేది ఆధారపడి వుంటుంది. నాన్ ఎమర్జెన్సీ కేసులను ఆస్పత్రి నుండి బయటకు పంపివేయటం, ఆడ్మిషన్లపై ఆంక్షలు విధించటం ఆస్పత్రి కార్యకలాపాలు కుంటు పడ్డాయనే దానికి నిదర్శనం కాదా?

హౌస్‌సర్జన్ల కోర్కెలు

1. నెలసరి స్టయిఫండు రు. 150 నుండి రు. 250 లకు పెంచాలి.
2. మెడికల్ సర్టిఫికెట్లుకొరకు డాక్టర్ల వద్దనుండి డాక్టర్లే రు. 16 తీసుకొనే ప్రస్తుత పద్ధతి రద్దుచేయాలి.
3. ఇ. సి. యస్, యం. జి. పరీక్షను తిరిగి ఇండియాలో ప్రవేశపెట్టాలి.
4. సీనియర్ హౌస్ సర్జన్లకు ట్యూషన్ ఫీజు రద్దుచేయాలి.

వివిధ రాష్ట్రాలలో స్టయిఫండు వివరాలు

ఉత్తర ప్రదేశ్, పంజాబు, హర్యానా, గుజరాత్ మొదలగు ఎక్కువరాష్ట్రాలలో రు. 250 స్టయిఫండు, హౌస్‌సర్జన్లకు ఇస్తున్నారు. ఒరిస్సాలో రు. 200 యిస్తున్నారు. కేవలం మైసూర్‌లో వంద రూపాయలు మాత్రమే యిస్తున్నారని ప్రదేశ్ ప్రభుత్వం వాదించడం అర్థరహితం. ఏలంటే మైసూరు ప్రభుత్వం హౌస్ సర్జన్లకు కలుగజేస్తున్న ఉచిత భోజన సదుపాయాలను గురించి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించడం లేదు.

మహారాష్ట్రలో నెలకు రు. 100 యిస్తున్నా బయట ఆసుపత్రులలో పనిచేయు కాలంలో అదనంగా నెలకు యిచ్చే రు. 50 గురించి మన ప్రభుత్వం ప్రస్తావించలేదు.

ఢిల్లీలో సీనియర్ హౌస్ సర్జన్లకు నెలకు రు. 250 యిస్తున్నారు. ఇది ఒక్క ఢిల్లీలోనే కాదు. ఉత్తర హిందూస్థాన్‌లోని ప్రతిరాష్ట్రంలోనూ ఇంతే జరుగుతున్నది. కాని మన రాష్ట్రంలో సీనియర్ హౌస్ సర్జన్లు ఉపకార వేతనం పొందుటకు బదులు ట్యూషన్ ఫీజు క్రింద సంవత్సరమునకు రు. 240 కట్టవలసి వస్తున్నది. ఇతర రాష్ట్రాలలో పోల్చితే ఈ రాష్ట్రంలో హౌస్ సర్జన్ల కోర్కెలు సమంజసమైనవే.

సిండికేట్ బ్యాంక్ గణనీయ అభివృద్ధి

మణిపాల్, మార్చి 11

1968 సంవత్సరంలో సిండికేట్ బ్యాంక్ గణనీయమైన అభివృద్ధిని సాధించింది. అన్ని చెల్లింపులు పోను మొత్తం 31,25 000 రూపాయలు నికర లాభం వచ్చింది. (1967లో రు 25.25 లక్షలు.)

1967 సంవత్సరంలో డిపాజిట్లు రు. 80 కోట్ల వరకు మాత్రమే వుండగా 1968 సంవత్సరంలో డిపాజిట్లు రు. 112 కోట్లకు పెరిగాయి. అడ్వాన్సులుకూడా రు. 46 కోట్ల నుండి రు. 72 కోట్లకు పెరిగాయి.

1968 సంవత్సరంలో సిండికేట్ బ్యాంక్ 36 కొత్త బ్రాంచీలను తెరవటంతో, మొత్తం 254 బ్రాంచీలు అయ్యాయి. 1967 సంవత్సరంలో క్రొత్తగా ఒక బ్రాంచీని మాత్రమే తెరవటం జరిగింది. అన్ని తరగతుల ప్రజలకు ఉపయోగకరంగావుండేందుకు కొత్త పథకాలను రూపొందించి అమలుపరచడంలో బ్యాంక్ మేనేజిమెంట్ ప్రత్యేక శ్రద్ధను తీసుకున్నది.

— —

బళ్ళారిదూరు సమీపంలోవున్న పట్టన్ వద్ద ఇండియా వ్యతిరేక ప్రదర్శన అవాంఛనీయమైన సంఘటనలు జరుగలేదని నేషనల్ ప్రదాని శ్రీ సూర్య బహదూర్ థాపా ఈ నెల 11 న వెల్లడించారు.

హరిజనులపై భూస్వామి దాడి

కందుకూరు తాలూకా కామేపల్లి, ఉప్పలదిన్నె హరిజనుల ఇక్కట్లు

కామేపల్లి, మార్చి 13

కందుకూరు తాలూకా కామేపల్లి, ఉప్పలదిన్నె గ్రామాల హరిజనులను అన్యాయంగా కోర్టుచుట్టూ త్రిప్పుతున్న ఎం. ఎల్. రోశయ్యనాయుడు అక్రమచర్యను ఖండిస్తూ, వెంటనే విచారించి హరిజనులపై దావా తొలగించి భూమిని పేద హరిజనులకు స్వాధీనం చేయాల్సిందిగా తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ దాసరి కోట్లింగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కందుకూరుతాలూకా కామేపల్లి, ఉప్పలదిన్నెగ్రామాల హరిజనులు నెల్లూరుజిల్లా కలెక్టరు వర్మిషను తీసుకొని పాలేటి పోరంపోకు భూమిసాగుచేసి తొన్నపైరు వేసినారు.

అదిచూసి ఓర్వలేని భూస్వామి రోశయ్యనాయుడు రెండుగ్రామాల హరిజనులమధ్య కగాలు పెట్టి ఆ భూమిని కాజేయవలెననే తలంపుతో కామేపల్లి హరిజనులను కొందరినిపిలిచి ఉప్పలదిన్నెవాండ్లను రానివ్వవద్దు వారిని తరిమివేయమని చెప్పాడు.

అది వినకపోయే సరికి, రోశయ్యనాయుడు కావలి సబార్డినేట్ జడ్జీ కోర్టులో హరిజనుల మీద దావా వేశారు. 106 మందిని ముద్దాయిలుగా చేర్చినాడు. పాలేటి పోరంపోకు భూమి రోశయ్యనాయుడు పట్టా అయినట్లునూ, దానిలో ఆయన సరినిచెట్లు, తొన్నపైరు వేసినట్లునూ, దానిని ఈ 106 గురు చెట్లు కొట్టినట్లు, తొన్నపైరు కోసికొన్నట్లు యింజక్షన్ అర్థరులో కనకరిచినాడు.

అంతకుపూర్వం నుండి ఈ హరిజనులు చెమటోడ్చి ఆయనకు బాకిరిచేసి సంపాదించి పెట్టినది 350 ఎకరాలు పట్టా ఉన్నది. ఆ మీద హరిజనుల చేత వాకిరీ చేయించుకొని వారికి జీతాలు కూడా సరిగా యివ్వక ఏచ్చి కొలతలతో వారి కరుపు కొట్టుతూ, వారి దిబ్బలలో నుండి సంవత్సరమునకు సుమారు 200 బండ్ల ఎరువు ఆయన భూములకు తోలుకుంటూ కేవలం వారిని పనిముట్లుగా వాడుకొన్న రోశయ్యనాయుడు ఈ నాడు హరిజనులు భూమి సంపాదించుకొంటే ఆతనిఆటకట్టవుతుందని, ఈ పిరికచర్యలకు తలపడ్డాడు.

కడుపునిండితిలో తిండిగింజలే సంపాదించలేక పనులులేక అల్లాడే ఈ తరుణంలో ఆ హరిజనులను కోర్టుకు వెళ్ళగతి పట్టించాడు.

ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపు మంత్రి జవాబు

హైద్రాబాదు, మార్చి 11

1968 ఏప్రిల్ నెలనుండి పంచాయతీ సమితి, జిల్లాపరిషత్తులకు చెందిన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించే బాధ్యత ప్రభుత్వమే తీసుకున్నదని అందుకు సంబంధించి 16 మార్చి 1968 న ప్రభుత్వం అదేశాలు జారీ చేసిందని శ్రీ వి. విజయరామరాజు వేసిన ప్రశ్నకు నేడు రాష్ట్ర శాసన మండలిలో విద్యా మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు సమాధానం చెప్పారు.

1968 ఏప్రిల్‌కు ముందు ఉపాధ్యాయులకు యివ్వాల్సిన బకాయిలను చెల్లించలేదని ఉపాధ్యాయ ప్రతినిధివర్గాలు తెలిపిన అనంతరం బకాయిలకు, సంబంధించిన లెక్కలు తెలుపాల్సిందిగా పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు తెలిపామని. అట్టి వివరాలు అందాయనీ వాని చెల్లింపుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అన్నారు.

తూర్పుగోదావరిజిల్లావార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

షెడ్యూలు జాతుల అభివృద్ధి కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం

రాజమండ్రి, మార్చి 13

ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు జాతుల కో ఆపరేటివ్ సైనాన్స్ అండ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ ద్వితీయ వార్షికోత్సవం మార్చి 9 వ తేదీ విక్రమ హాలులో శ్రీ టి. కృష్ణదేవరాయలు అధ్యక్షతను జరిగింది.

కార్పొరేషన్ అసిస్టెంట్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ వి. సూర్యనారాయణ సభను ప్రారంభిస్తూ కార్పొరేషన్ ఉద్యోగుల కోర్కెల సాధనకు తాను తప్పక కృషిచేయగలనని అన్నారు.

శ్రీయుతులు బేతా అప్పారావు, ఎ, సత్యనారాయణమూర్తి, తెనాలి శ్రీనివాసరావులు ఉద్యోగుల సమస్యలపై ప్రసంగించారు.

ఈ సందర్భంలో కార్పొరేషన్ ఉద్యోగుల కోర్కెలపై డిప్యూటీ జనరల్ మేనేజరుకు ఒక మెమోరాండం సమర్పింపబడింది.

"ఉద్యోగం నుండి నిష్కారణంగా శ్రీ టి. కృష్ణదేవరాయలును తొలగించినందుకు నిరసన తెల్పుతూ, ఆతనిని వెంటనే ఉద్యోగంలో చేర్చుకోవాలని అసోసియేషన్‌ని వెంటనే రికగ్నైజు చేయాలని, కార్పొరేషన్ సర్వీసులను క్రమబద్ధం చేయాలని, లోగడ సుమారు 20 మందికి రు. 188/ లు ఇచ్చే నెల జీతాలను కన్సాలిడేటెడ్ జీతంగా రు. 65/- లకి తగ్గించడాన్ని నిరసిస్తూ, గతంలో పలె యధాతథంగా జీతాలు ఇవ్వాలని, కార్పొరేషన్ ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండు స్కీమును అమలు జరపాలని పలు తీర్మానాలు ఆమోదించారు.

నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ సిహెచ్. రామరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ తెనాలి క్రిష్టఫర్, కార్యదర్శిగా శ్రీ ఎం. రామారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్. రామమోహనరావు, కోశాధికారిగా శ్రీ కృష్ణరాజును ఎన్నుకున్నారు.

రాటా సభ్యుల సమావేశం

రాటా సభ్యుల సమావేశం నిన్న స్థానిక అప్పర ఆడిటోరియంలో శ్రీ వరదా బ్రహ్మానందం అధ్యక్షతను జరిగింది.

(రాజమండ్రి పట్టణంలోని అమెచ్యూర్ థియేటర్స్ ఆర్టిస్టుల సమాజాలతో రాటా సంస్థను లోగడ స్థాపించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే)

శ్రీయుతులు పి. బి. వీరాచారి, దర్శేపు, టి. అప్పన్నశాస్త్రి, దాకారపు సుబ్బారావు, ప్రసాదుల గురుమూర్తి, సి. సత్తిబాబు, యర్రంశెట్టి సింహాచలం, కొట్టాపు లక్ష్మణస్వామి, సుమార్జి, పామర్తి సూర్యప్రకాశరావు ప్రభృతులు కళాకారుల సమైక్యతా సాధనకు చేయవలసిన కృషి, సమైక్యతవల్ల కలిగే లాభాలను వివరించారు.

అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీరవణం శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా శ్రీఎ.సి వై. రెడ్డి, శ్రీకోగంటి విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ సుమార్జి, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్. దర్శేపు, కోశాధికారిగా శ్రీ వి.వి. రమణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీ యుతులు శ్రీ యర్రంశెట్టి సింహాచలం, జీరి అప్పలస్వామి, కొట్టాపు లక్ష్మణస్వామి, సి. సత్తిబాబు. తెలుగు అప్పాజీలు ఎన్నుకోబడ్డారు. అనంతరం రాటా అనుసరించవలసిన దశ సూత్రాలను అమోదించారు.

రాజమండ్రి అన్నపూర్ణమ్మ పేట యువజనసంఘ సమావేశం

అన్నపూర్ణమ్మ పేట యువజన సంఘ సర్వసభ్య సమావేశం నిన్న శ్రీ నంట్ల అయ్యన్న అధ్యక్షతను జరిగింది.

శ్రీ వాక జానకిరావు, శ్రీ పుల్లి అప్పారావులు యువజనసంఘ ఆశయాలను గురించి వివరించారు.

"వేసవిలో ఏర్పడే నీటియద్దడి దృష్ట్యా పట్టణంలో వివిధప్రాంతాలలో సక్రమంగా నీటిసరఫరా జరపాలని, పట్టణంలోని మురికి, దోమల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని - మునిసిపాలిటీని కోరుతూనూ, పట్టణంలో విపరీతంగా పెరిగిపోతున్న ఆహారపదార్థాల ధరలధృష్ట్యా, ధరల తగ్గింపుకు సత్వర చర్యలు తీసుకోవాలని స్థానిక సబ్ కలక్టర్‌ని కోరుతూనూ తీర్మానించారు.

యువజన సంఘానికి అధ్యక్షులుగా శ్రీ యడ్లపాపారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కిలపర్తి వరహరం, కార్యదర్శిగా శ్రీ సున్న సత్యన్నారాయణ, సహాయ కార్యదర్శిగా శ్రీ యర్రా సూరి అప్పారావు, కోశాధికారిగా శ్రీ పుల్లి అప్పారావులను, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు మర్రాపు దాలయ్య, యడ్ల శ్రీరాములు, తంగుడు రాములు, వల్లి వీరభద్రరావు, యర్రా సూర్యనారాయణ, కర్రి వీర్రాజులను ఎన్నుకున్నారు.

అలమూరు సబ్ తాలూకా గ్రామోద్యోగుల సభ

తూర్పుగోదావరిజిల్లా, అలమూరు సబ్ తాలూకా గ్రామోద్యోగుల కార్యవర్గ సమావేశం మొన్న మండపేటలో శ్రీ నూని వీర్రాజు అధ్యక్షతను జరిగింది.

శ్రీ పోలాప్రగడబుచ్చారావు, శ్రీ వెంట్రాల శ్రీరామమూర్తి వి. వి. వల్లంరాజు ప్రభృతులు ప్రసంగించారు.

"రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘనిర్ణయానుసారం తాత్కాలికంగా డైరీనేజనెన్సు వసూళ్ళ లెక్కలు తయారుచేయుటను ఆపు చేయుటకు తీర్మానించారు.

రాజమండ్రిలో విచ్చలవిడిగా మోసాలు

తూర్పు గోదావరిజిల్లా, రాజమండ్రి తాలూకా శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన శ్రీ పిల్లివీర్రాజు అనేఆసామికి రు. 25000/- యిస్తామని నమ్మించి తంబి (రాజమండ్రి) గుత్తుల కష్ణం, (ధవళేశ్వరం) ప్రకాశరావు (రిటైర్డు పోలీసు హెడ్ కానిస్టేబులు రాజమండ్రి)లో ఈ నెల 8 వ తేదీని సుమారు రు. 12000/ అవహరించినట్లు తెలిసింది.. ఇందులో తంబి అనే వ్యక్తికి రాజమండ్రిలో ప్రముఖ లక్షాధికారితో సంబంధం వున్నట్లు తెలిసింది. ప్రస్తుతం తంబి అనే వ్యక్తి పరారీలో వున్నాడు.

రాజమండ్రి కేంద్రంగా, దొంగనోట్లు ఇస్తామని అమాయకులను నమ్మించి కొందరు దగాకోర్లు దోపిడీచేస్తున్నట్లు, కొందరు పోలీసు వేషధారులు దీనికి అండగావున్నట్లు విశాలాంధ్రలో లోగడ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రస్తుతపు కేసును స్థానిక డి. ఎస్. పి. శ్రీ నరసింహులునాయుడు అధ్యక్షతన సీ.ఐ.డి.శ్రీరాఘవరావు, 3వ టౌను ఎస్.ఐ. శ్రీ శేషగిరిరావుగారలు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఉదక మండలంలో రోజురోజుకు మంచి నీటి సరఫరా అధ్వాన్నంగా తయారవుతున్నందున ప్రజలు యిబ్బందులకు గురవుతున్నారు.

గుంటూరు లేఖ

గుంటూరు పట్టణ టెలిఫోన్ ఎక్స్ఛేంజి అధ్వాన్నస్థితి

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయంలో ట్రంకు టెలిఫోను కాల్సు గంటల కొలది ఆలస్యమవుతున్నాయి. అర్జంటు కాల్సు చేసినప్పటికీ వెంటనే మాట్లాడే అవకాశంలేదు. కనీసం గంట, గంటన్నర పైగా వేచి వుండాల్సి వస్తున్నది. ఇంత ఓపిగ్గా కాచుకొని వున్నప్పటికీ కనీసం గంటన్నరకైనా మాట్లాడగల్గుతా మన్న విశ్వాసం. నమ్మకంలేదు. మధ్యలో లైను చెడిపోయినదనో, మరేవో సవా లక్ష అభ్యంతరాలు వినవస్తుంటాయి.

పబ్లిక్ కాల్ ఆఫీసు వాళ్ళ పరిస్థితి మరీ హృదయ విదారకం. ఆఫీసులో పదిమందికి మించి కూర్చునేందుకు తావుగా వుండదు. ఒక్కొక్కసారి 25 మందివరకు కూడా వుంటారు. వీరందరూ కూర్చునే వీలులేక, మనసులో టెలిఫోన్ వాళ్ళను, ఏర్పడిన అవసరాన్ని గురించి ఆందోళన చెందుతూ ఆవనార్థాలు పెట్టుకుంటూ నిలువుకాళ్ళపై నిలచి తపస్సు చేస్తుంటారు.

ఇక లోకల్ కాల్సు సంగతి. ఇది మరొక విషాదగాథ. రింగ్ నొక్కుతున్నా పది పదిహేను నిముషాలు సమాధానమే వుండదు. ఫోన్ నంబరు అడిగిన కోరిన నంబరుకు కనెక్షను వస్తుందన్న గ్యారంటీలేదు - కనెక్షన్ వచ్చినప్పటికీ మధ్యలో అంతరాయం కలుగదన్న విశ్వాసమా లేదు. ఈ నాడు గుంటూరులో టెలిఫోన్‌లో మాట్లాడాలనుకొనువారికి దమ్ములు వదలుతున్నాయి. అవసరం నెరవేరటం లేదు.

లైన్ల కొరత

గుంటూరునుంచి విజయవాడకు, అట్టే గుంటూర

విశాలాంధ్ర

1969 మార్చి 14 శుక్రవారం

మధ్య ప్రదేశ్ పరిణామాలు

గవర్నర్లను ఉపయోగించుకొని దొడ్డిదోవన తమ పార్టీని గద్దె నెక్కించాలనే కాంగ్రెసు నాయకత్వం దుశ్చింత, మరొక సారి మధ్య ప్రదేశ్ పరిణామాలలో నిరూపణపుంది.

లోక్ సభలోని అన్ని ప్రతిపక్షాలవారు, కొందరు కాంగ్రెసు వాదులు సైతం ఎంతో అప్రమత్తతతో ఈ దుశ్చర్యలను ఖండించటంతో ప్రస్తుతానికి ఈ కుట్ర భగ్నమైంది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి జి. యస్. సింగ్ తన పదవికి రాజీనామా చేస్తూ, యస్.వి.డి. నూతన నాయకుడు రాజా నరేశ్ చంద్రను మంత్రివర్గం ఏర్పాటుకు ఆహ్వానించ వలసిందిగా గవర్నర్‌కు సూచించారు. వెన్వెంటనే గవర్నర్ కె. సి. రెడ్డి ఆ విధంగా చేసి ఉండవలసింది. అది రాజ్యాంగ బద్ధమైన ప్రవర్తన.

కాని అలా జరగలేదు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచ వలసిందిగా తిరిగి జి. యస్. సింగ్‌నే కోరాడు. అందు కతడు నిరాకరించటంతో శాసనసభను ప్రోరోగ్ చేశాడు.

శాసనసభను ప్రోరోగ్ చేయవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి సలహా ఇచ్చాడని లోక్ సభలో చావన్ వాదించటం అర్థరహితం. ఒకవేళ అది నిజమేఐనా, యస్. వి. డి. నూతన నాయకుని అహ్వానించవలసిందిగాకూడా అంతకుముందుజి.యస్. సింగ్ సూచించాడుగదా. ఈ రెండు సూచనలు ఉండగా గవర్నర్ మొదటి సూచన వదలి, రెండో సూచననే ఎందుకు పాటించాలి?

ఈలోగా కాంగ్రెసుపార్టీ నాయకుడు డి. పి. మిశ్రా తన పార్టీకే మెజారిటీ ఉన్నదంటూ ప్రకటనలు చేశాడు. యస్ వి.డి. నుండి 20 మంది కాంగ్రెసుపార్టీలో చేరినట్లు, మరో 20 మంది ప్రగతిశీల యస్.వి.డి ని ఏర్పరచినట్లు వార్తలు వచ్చాయి.

ఈ విధమయిన పార్టి ఫిరాయింపులకు అవకాశమిచ్చి, కాంగ్రెసు పార్టిని గద్దెనెక్కించేందుకే గవర్నరు శాసనసభను ప్రోరోగ్ చేశాడనడంలో సందేహం లేదు.

ఏ పార్టీకి మెజారిటీ ఉన్నదీ నిర్ణయించవలసింది శాసన సభే గాని, గవర్నర్ కాదు. తనకు లేని అధికారాన్ని స్వీకరించి, గవర్నర్ వ్యవహరించటం అధికార దుర్వినియోగం, ఇట్టి దుర్వినియోగం లోగడ బెంగాల్, బీహార్ వంటి పెక్కు రాష్ట్రాలలో జరిగింది. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లోనూ జరిగింది.

గవర్నర్లు ఈవిధంగా ప్రవర్తించరాదని గత సంవత్సరంలో జరిగిన అఖిల భారత స్పీకర్ల సభ తీర్మానించింది. దానికి కాంగ్రెసు నాయకత్వం విలువ నివ్వడంలేదు. అధికార కాంక్ష పదవీవ్యామోహం మినహా, ఏ ఒక్క సూత్రమూ, నిబంధనా కాంగ్రెసు పాటించటం లేదు.

ఇట్టి అవకతవకలు జరుగుతున్నందునే అసలు గవర్నర్ల వ్యవస్థను రద్దుచేయడమో, లేక గవర్నర్లను రాష్ట్ర శాసనసభలే ఎన్నిక చేసుకోవటమో జరగాలనీ ప్రజాతంత్ర ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

కేంద్ర హోం మంత్రి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే ఉద్యోగులుగా గవర్నర్లు ఉన్నంతవరకూ వారు కేంద్ర కాంగ్రెసు నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగానే వుంటారు.

గవర్నర్ల వ్యవస్థను సమూలంగా మార్చనిదే, శాసనసభల హక్కులు స్థిరపడవని, మధ్యప్రదేశ్ ఉదంతం మరొకసారి తెలియజేస్తోంది.

రాజమండ్రిలో మెడికల్ కాలేజీ

స్థాపనకు పూనుకోవాలని జిల్లా యువజన సంఘం తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, మార్చి 13

రాజమండ్రిలో మెడికల్ కాలేజీ స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, తూర్పు గోదావరిజిల్లా యువజనసంఘ కార్యవర్గం తీర్మానం చేసింది.

తూర్పు గోదావరి జిల్లా యువజనసంఘ కార్యవర్గ సమావేశం మార్చి 9 వ తేదీన జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ జె. బి. ఆనంద్ అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ సర్వారావు చెల్లారావు కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు.

శ్రీయుతులు ఎ.వి. సుబ్రహ్మణ్యం, సుతపల్లి సత్యనారాయణ, వరదా బ్రహ్మానందం. వి. వి. సూర్యనారాయణ, కొయ్యాని అప్పారావు, మట్టి సూర్యనారాయణలు నిర్మాణ కార్యకలాపాలపై మాట్లాడారు.

అనంతరం ధవళేశ్వరంవద్ద వెంటనే బ్యారేజ్ నిర్మాణం ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, "విశాఖపట్నంలో వెంటనే తీరుప్యాక్టరీ నిర్మాణానికి పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, తీర్మానాలు ఆమోదించారు.

"తూర్పు గోదావరి జిల్లాలో ఐస్పుల జాతీయకరణను ప్రభుత్వం వెంటనే పూనుకోవాలనీ. అలా జాతీయకరణ చేసే లోగా అన్ని ప్రాంతాలనుండీ అమలాపురానికి వచ్చే ఆర్. టి. సి. బస్సులను మురమళ్ళ వరకూ పొడిగించాలనీ కోరుతూ మరో తీర్మానం చేశారు.

"తూర్పు గోదావరి జిల్లాలో 10 వేల యువజన సంఘ సభ్యత్వం చేర్పించాలనీ ఆలమూరులో మే 31, జూన్ 1 తేదీలలో జిల్లా 8 వ యువజన మహాసభలు జరపాలని తీర్మానించారు.

హౌస్ సర్జన్ల సమ్మెతో పని స్తంభించిన విశాఖ కింగ్ జార్జి ఆసుపత్రి స్థితి

న్యాయమైన కోర్కెలకై రాష్ట్రవ్యాపితంగా సమ్మె కొనసాగింపు

రాష్ట్ర వ్యాపిత హౌస్‌సర్జన్ల ఆందోళనోద్యమంలో భాగంగా విశాఖలోని కింగ్ జార్జి ఆస్పత్రిలో కూడా హౌస్ సర్జన్లు సమ్మె సాగిస్తున్నారు. ఏ ఒక్క హౌస్ సర్జన్ డ్యూటీకి హాజరుకావటంలేదు. ఈ పరిస్థితి ఆస్పత్రి అధికారులు కూడా అంగీకరిస్తున్నారు.

అయితే హౌస్‌సర్జన్ల సమ్మె సంబంధంగా ఆస్పత్రి పని కుంటుపడుతున్నదా? లేదా అనే అంశంపై వాద ప్రతివాదాలు, ఖండనలు, మండనలు కొనసాగుతున్నాయి. మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు శ్రీ భూషణరావు ఆస్పత్రులలో యథావిధిగా చికిత్స కొనసాగుతున్నదని ప్రకటన చేశారు. సమ్మెదారులు ఆ ప్రకటనను ఖండిస్తున్నారు.

ఏ పరిశ్రమలోనైనా కార్మికులుగాని, మరే తరగతి ఉద్యోగులుకాని సమ్మె చేస్తే, సమ్మెప్రభావం స్పష్టంగా లోకంగా (ఉత్పత్తి, తదితరాలను పరిగణనలోకి తీసుకొంటే) కన్పడుతుంది. ఆస్పత్రుల విషయం అలా వుండదు. పరిస్థితులను సూక్ష్మంగా పరిశీలిస్తేగాని, తుదకు రోగాల వివరాలలోనికి, ట్రీట్‌మెంటు విధానంలోనికి పోయి అధ్యయనం చేస్తేగాని సమ్మె ప్రభావం అర్థంకాదు.

ప్రత్యక్షంగా పరిశీలించి, ఆస్పత్రి నిర్వహణ ఏ మేరకు కుంటుపడిందనే అంశంపై స్థూలంగా ఒక నిర్ధారణకు వచ్చేందుకు ఆస్పత్రికి వెళ్ళాను.

నిర్మానుష్యంగావున్న ఔట్‌పేషెంట్ల వార్డు

మామూలు రోజుల్లో ఉదయం సుమారు 8 గంటల నుండి 12 లేదా 12.30 వరకు ఔట్ పేషెంట్లవార్డు రద్దీగా వుంటుంది. సర్జికల్, మెడికల్ పరీక్ష గదుల వద్ద రోగులు మామూలు రోజుల్లో అధిక సంఖ్యలో క్యూలో వుండేవారు. నేను 10 గంటల 25 నిమిషాలకు వెళ్ళినప్పుడు సర్జికల్ పరీక్ష గదివద్ద రోగులు ఎవరూలేరు. రూములో ప్రొఫెసరు, అసిస్టెంట్సు తాపీగా కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇక మెడికల్ పరీక్ష గదివద్ద గం. 10.30 కు రోగులు ఎవరూ లేరు సరికదా. రూములుకూడా తాళాలు వేయబడి వున్నాయి.

పేషెంట్లకు ఇంజక్షన్స్‌లేవు

నిర్జనంగా వున్న ఔట్ పేషెంట్ వార్డులు చూస్తూ ఔట్ పేషెంట్ ఇంజక్షన్ రూము దగ్గరకు వచ్చాను. ఉదయం వివరీతమైన రద్దీ ఉండే ఇక్కడ ఏ దెనిమిది మంది పేషెంట్లు కన్పడ్డారు. ఇక్కడ మామూలు రోజుల్లో హౌస్‌సర్జన్లు ఇంజక్షన్స్ ఇస్తారు. వారికి స్టాఫ్ నర్సు సహకారం చేస్తారు. హౌస్‌సర్జన్ల సమ్మె కారణంగా మరో స్టాఫ్‌నర్సును ఆక్కడ నియమించారు. స్టాఫ్‌నర్సులే ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఎవరో ఒకరు ఇంజక్షన్ ఇస్తున్నందువల్ల పని ఏమీ కుంటుపడ్డట్లు కన్పడదు. ఇక్కడ ఒక కిటుకు వుంది. ఇంజక్షన్స్ అవసరమైన రోగులకు కూడా టాబ్లెట్స్‌ను శాస్త్రబద్ధ ప్రిస్క్రిప్షన్ చేస్తారు. కొన్నిరకాల ఇంజక్షన్స్ మానివేశామని స్టాఫ్‌నర్సులే చెప్పారు.

వార్డులలో ఖాళీ పడకలు

వార్డులలో అధిక సంఖ్యలో ఖాళీ పడకలు ప్రత్యక్షమౌతున్నాయి. ఉదాహరణకు సర్జికల్ వార్డు (ఎస్ 3 ఎస్. 5)లో సుమారు 50 శాతం పడకలు ఖాళీగా ఉన్నాయి. సాధారణంగా ఈ వార్డులో పడకలువాలక గణనీయమైన సంఖ్యలో నేల పడకలుఏర్పాటుచేయటం కద్దు. మెడికల్ సైడ్ మొదటి యూనిట్‌లో మొత్తం 38 ఎడకలుకాను 23 పడకలు ఖాళీగా వున్నాయి. చాలా వార్డులలో పరిస్థితి ఇలానే వుంది.

కొంతమంది సివిల్ అసిస్టెంటు సర్జన్లను కలికాను. వారు చెప్పినదాని సారాంశం ఒక్కమాటలో చెప్పాలంటే హౌస్ సర్జన్ల సమ్మెవల్ల ఆస్పత్రిలో చికిత్స

విశాలాంధ్ర విలేకరి

కార్యకలాపాలు కుంటుపడలేదని ఎవరైనా అంటే అంతకన్నా 'మూర్ఖత్వం' యింకేమీ లేదన్నారు.

ఒక సివిల్ అసిస్టెంటు సర్జన్ యిలా అన్నారు: "ఉదాహరణకు నాన్నా. ఐదు రోజులుగా మా వార్డులో డ్రెస్సింగ్ చేసిన పాపానపోలేదు. ఒక ఎమర్జెన్సీ కేసు విషయంలో ఒక పనిని షేర్ నర్సుకు వప్పగించాను. అతను యింతవరకు, అంటే ఉదయం 9 గంటలకు చేయవలసిన పనిని. యిప్పుడు 1 గంట వరకు చేయలేదు. అతనిని తప్పుపట్టి లాభంలేదు. అది అతని పనికూడాకాదు మరీ దబాయిస్తే ఎదురైనా తిరుగుతారు. పైగా వారికి వార్డులో తీరికలేని పనిగా వున్నది" అన్నారు.

మరణాలు

ఆయన యింకా యిలా చెప్పారు:

"గత మంగళవారంనాడు ముగ్గురు చనిపోయారు. సకాలంలో డాక్టరు ఎవరైనా పేషెంట్‌కు అటెండ్ అయివుంటే ఆ మరణాలు సంభవించి వుండేవి కావేమో"

ఒక సివిల్ అసిస్టెంటు సర్జన్ యిలా వ్యాఖ్యానించారు. "కొంతమంది ప్రొఫెసర్లు కావాలని పట్టు బట్టి వార్డులలో పేషెంట్లను చేడుతున్నారు. హౌస్ సర్జన్ల సమ్మెవల్ల పనికి ఏమీ యిబ్బంది కల్గలేదని చాటిచెప్పేందుకు. కక్షతో చేస్తున్నట్లుగావుంది ఈపని. నిజం చెప్పాలంటే పేషెంట్లకు 'న్యాయం' చేకూర్చలేక పోతున్నాం. ఈలోగా రిపోర్టులో ఇదే వ్రాశాను అని ఆయన అన్నారు.

ఆర్. ఎం. వో వైఖరి

ఆస్పత్రిఅంతా చూచిన తర్వాత, ఆర్. ఎం. వో. డాక్టర్ భద్రయ్యను కల్సుకొని, ఆస్పత్రిలో ఇలా వున్నది మీ అభిప్రాయం మేమిటని అడిగాను. ఆయన చెప్పే దొంకతిరుగుడు సమాధానాలువింటే మైనుండి వచ్చిన ఆదేశాల ననుసరించి, ఆస్పత్రి ఉన్నతాధికారులు, సమ్మెవల్ల ఆస్పత్రి కార్యకలాపాలేవీ కుంటుపడటంలేదని పదే పదే చెబుతున్నారనే విషయాన్ని అర్థంచేసికోవటం కష్టంకాదు.

డాక్టరు భద్రయ్య ఇలా అన్నారు: "ఆస్పత్రిలో మీరు చూచాకదా. సమ్మెవల్ల పని కుంటుపడిందని మేంమాత్రం చెప్పం. మేము సమ్మెకు అనుకూలంగా ఎలా చెప్తాం? మీరు చూచింది మీరు వ్రాయండి" ఇదీ ఆయన ధోరణి. ఈ వైఖరినిబట్టి వాస్తవాన్ని దిగమింగటం కష్టంకాదు.

మౌఖిక ఆదేశాలు

ఒక ప్రశ్నకు సమాధానంగా అత్యవసరం కాని కేసులను అడ్మిట్ చేయవద్దని. అలాంటి కేసులను ఆస్పత్రి నుండి పంపించివేయవలసిందిగానూ, ఆయా వార్డులలోని చీఫ్‌కు మౌఖికంగా ఆదేశాలిచ్చినమాట నిజమే అని ఆర్.యం.ఓ. అంగీకరించారు.

అర్థరహిత సమర్థన

నిబంధనల ప్రకారం, స్టాఫ్‌నర్సులు ఇంజక్షన్లు చేయకూడదు. అత్యవసరమైన పరిస్థితుల్లో డాక్టర్ పర్యవేక్షణలో ఇంజక్షన్లు ఇవ్వవచ్చు. కాని ఔట్ పేషెంట్ల ఇంజక్షన్ రూములో స్టాఫ్‌నర్సులే ఇంజక్షన్స్ ఇస్తున్నారు. ఇది నిబంధనలకు వ్యతిరేకంకాదా? అని ఆర్. యం. వో. ను ప్రశ్నించగా కాజువాలిటీ మెడికల్ ఆఫీసరుగారి పర్యవేక్షణలో స్టాఫ్‌నర్సులు ఇన్‌జక్షన్స్ ఇస్తున్నారు అని సమాధానం చెప్పారు.

ఔట్ పేషెంట్ల ఇంజక్షన్ రూముకు, సి.ఎ.వో రూముకు కనీసం 50 గజాల దూరమైనా వుంటుంది. అందునా, నల్లరు హౌస్‌సర్జన్ల సహాయంతో రోజువారీగా తన పనిని చూచుకోవలసిన సి. ఎం. వో. ఆసలుకు హౌస్ సర్జన్లు లేక, తన పనినే సక్రమంగా నిర్వహించలేక పోతుంటే, దూరంలో వున్న స్టాఫ్ నర్సులచేత తన పర్యవేక్షణలో ఇంజక్షన్స్ ఇప్పిస్తారట!

యూరిన్, మోషన్, పెస్టులుకాని, బి. పి. తీయటం కాని, సకాలంలో జరగటంలేదు. కేస్‌షీట్సు, ప్రోగ్రెస్ రిపోర్టుషీట్సుఖాళీగావున్నాయి. ఇదంతా హౌస్‌సర్జన్లపని.

[మిగతా 3 వ పేజీలో]

4 లక్షల పార్టీ నిధి

రు. 6300 వాగ్దానం; రు. 5050 వసూలు

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల అవిరళ కృషి

భద్రాచలం, మార్చి 12

భద్రాచలం డివిజన్‌లో డివిజన్ కమ్యూనిస్టు సమితి తీసుకున్న కోటా రు. 5 వేలకు గాను. రు. 6300 వాగ్దానం: రు. 5050 వసూలు అయింది.

ఫిబ్రవరి 17 నుండి, 19 వరకు, భద్రాచలం డివిజన్‌లోని హనుమకొండ, గొర్రిదేవిపేట, భద్రాచలం, నల్లాపురం, భద్రకల్, అల్పాక, ప్రాంతాలలో డివిజన్ కమ్యూనిస్టు సమితి నిర్ణయం ప్రకారం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు, శ్రీ నల్లమల గిరిప్రసాద్, జిల్లాసమితి కార్యదర్శి శ్రీ నాగేశ్వరరావు, వానిరెడ్డి వెంకటపతి, రేగళ్ళ చెన్నారెడ్డి, భద్రాచలం డివిజన్ సమితి కార్యదర్శి బి. భూపతిరావులు పార్టీ నిధి వసూళ్ళలో పాల్గొన్నారు.

వీరికి సహాయంగా ఆయాప్రాంతాలలో స్థానిక కార్యకర్తలు ఈ క్రింది వారు సహకరించారు. గొర్రిదేవిపేట ప్రాంతంలో కందుకూరి సుబ్బారావు, సూపాబొజ్జి, కారం చంద్రయ్యలు. భద్రాచలం ప్రాంతంలో యం. యం. అవారి, సిహెచ్. తిరుపతి కర్రి పటీదుగాట్లు, భద్ర ప్రాంతంలో పర్చూరు వెంకయ్య, ముసలకా వీరయ్య, బొషకన్నారావు, మహబూబ్, రాకారావుగార్లు పాల్గొన్నారు.

పార్టీనిధి వసూళ్ళలో ప్రజలు ఎంతో ఉత్సాహవంతంగా సహకరించారు. విరాళాలు యిచ్చినవారిలో రు. 25 నుండి, రు. 116 వరకు వున్నారు. పుష్కలి కమ్యూనిస్టుపార్టీకి కూడా యింతమొత్తం ఎప్పుడూ రాలేదు.

మంచినీటి ఎద్దడి తీర్చుటకు పథకం

మొగల్తూరు సమితి సమావేశంలో సూచన

మొగల్తూరు, మార్చి 12

పశ్చిమ గోదావరిజిల్లా దెకలప్‌మెంటు బోర్డు సమావేశం మొగల్తూరు సమితి సమావేశం రుస్తుంజీదా "సెవెన్త్‌డే" స్కూలు ఆవరణలో మార్చి 7 వ తేదీ జరిగింది.

సమితి ప్రెసిడెంటు శ్రీ సి. హెచ్. సత్యనారాయణమూర్తి నివేదిక సమర్పించారు.

కాళ్ళ శీమాను భూములగల మొగల్తూరు సమితికి ఒక పవను డ్రిల్లరు అత్యవసరమై యున్నదనీ సముద్రపు ఒడ్డు గ్రామాలలో త్రాగేందుకు మంచినీరు కూడా లేక బాధపడుతున్న ప్రజలను ఆదుకోవాలని గత దెవలప్‌మెంటు బోర్డు సమావేశంలో వాగ్దానము చేసిన పవను డ్రిల్లు వెంటనే పంపించాలని ఆ నివేదికలో అభ్యర్థించారు.

మొగల్తూరు సమీపంలో ఉప్పుపేరుకునకు "లాక్" కట్టివ్యర్థంగా సముద్రం పాలవుతున్న నీటిని వంటకాలకు మళ్లించి వేలాది ఎకరాల అడవి బంజరుభూమి సాగులోకి తీసుకొచ్చుటకు ప్రభుత్వం చూసుకోవాలని కోరిన కోట్కాను పి. రత్నం డి. అసిస్టెంటు ఇంజనీరు తిరస్కరిస్తూ అనేక సాంకేతిక కారణాలవల్ల "లాక్" నిర్మాణం సాధ్యం కాదని తెలియజేశారు.

జిల్లాలో త్రాగడానికి మంచినీటి సౌకర్యం కలిగించాలనికోరుతూ, పంచాంగస్కీములకు సుమారు రు 4 లక్షలు కావలసివున్నది. కాగా ఇటీవల గవర్నమెంటువారు 2 లక్షల రూపాయలు మంజూరు చేశారు. దానిని త్వరలో జిల్లాలోఖర్చుచేస్తామని జిల్లాకలెక్టరు తెలియజేశారు.

సభలు - సమావేశాలు

గుంటూరు లక్ష్మీపురంలో శ్రీ నాగళ్ళ గురు ప్రసాదరావు గృహంలో ఈనెల 16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సాహితీ సదస్సు జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నెల్లూరులో జిల్లాసమితికార్యాలయంలో ఈనెల 23 వ తేదీ రాత్రి 7 గంటలనుండి 24 వ తేదీ సాయంత్రం వరకు జరుగుతుంది.

సిద్ధిపేట తాలూకాలో కరువు తీవ్రత

శాసనమండలిలో చర్చ

హైదరాబాదు, మార్చి 12

సిద్ధిపేట తాలూకాలో గత మూడు సంవత్సరాలనుండి వరుసగా కరువు వుండటం చేత వ్యవసాయ కార్మికులకు పనిలేక బహుళ సంఖ్యలో వలస పోతున్నారని నేడు రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వై.వి. కృష్ణారావు సావధాన తీర్మానంపై మాట్లాడుతూ అన్నారు.

ప్రజలకు త్రాగే నీరులేక, పశువులకు మేతలేక పెద్దసంఖ్యలో వివిధ ప్రాంతాలకు వెళ్ళుతున్నారని, అట్టి వలసలను నివారించేందుకై ప్రభుత్వం వెంటనే సహాయ కార్యక్రమాలు చేపట్టి, వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగానికి ఉపాధి కల్పించాలని. లేనిచో పరిస్థితి చాలా విషమించిపోతుందని హెచ్చరించారు.

అద్భుట పూజ పంటలేదని, రాబీపంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం పంపిన రిగ్గులుసహితం పనిచేయడం లేదని. తుదకు త్రాగేనీరుకూడా లభించనిదుస్థితి ఈనాడు దాపురించిందని ఆయనఅన్నారు.

వెంటనే రెండు, మూడు రిగ్గులుపంపి త్రాగేనీరైనా లభించేఏర్పాటుచేయాలని అడవి వున్న చోట దుకాణాలలో తిండిగింజలు లేవని ఆయన చెప్పారు.

మంత్రిగారు సమాధానమిస్తూ శ్రీ కృష్ణారావు చెప్పినదంతా వాస్తవమేనని, తిండిగింజలు ఏప్రిల్‌నుండి అన్ని చౌక దుకాణాలకు పంపుతున్నామని, మంచినీటి విషయమై ప్రాముఖ్యత యివ్వాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.

ఉపాధి కల్పన సహాయక పర్యవేక్షణలో రు. 8 లక్షలు నిధిపేట తాలూకాకు మంజూరు చేయబడ్డాయని [illegible]కి మూడు లక్షలు చేశామని మంత్రి చెప్పారు.

హైద్రాబాద్ సమీపాన లారీ ప్రమాదం

నలుగురి మృతి

హైదరాబాద్, మార్చి 12

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో చేవెళ్ల రోడ్డు మీద కార్మికులను తీసుకువెళ్తున్న ఒక లారీ మిలిటరీ లారీతో ఢీకొన్న పరిణామంగా నలుగురు కార్మికులు వెంటనే మరణించారు 30 మందికి గాయాలు తగిలాయి

నికిందరావాడ గాంధీ ఆస్పత్రిలో జేర్చబడిన క్షతగాత్రులు 20 మందిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని తెలుస్తోందని పోలీసు అధికారులు తెలియజేశారు.

ఎదురు బదురుగా వస్తున్న రెండు లారీల మధ్య నుండి తప్పుకోటానికి డ్రైవరు చేసిన ప్రయత్నంలో విమాన దళం అకాడమీ వద్దకు కార్మికులను తీసుకువెళ్తున్న యీ లారీ బోల్తా పడినట్లు పోలీసులు తెలిపారు.

చేనేత సమస్యలపై రాయబారం

విజయవాడ, మార్చి 12

మార్చి 15 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారివద్దకు రిబేటు పునరుద్ధరణ, బకాయిరిబేటు, నూలు ధరలు, రంగులు, రసాయనముల ధరలు మొదలగు సమస్యలపై చేనేత సంఘ కార్యకర్తలు - సొసైటీల ప్రతినిధులు రాయబారానికెళ్ళుటకు హైదరాబాద్‌కు రావలసిరదిగా చేనేత సంఘ కార్యాధర్శి శ్రీ కడుపు రామయ్య ప్రకటించు చున్నారు.

ప్రతినిధులందరూ రాయలుగార్ని రవీంద్ర హోటల్ (సాగర్‌టాకీసువద్ద)లో కలుసుకోవలసినదిగా కోరుతున్నారు.

తెలంగాణా హామీలు అమలు జరపాలి

గుడివాడ సభలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకుల ఉద్ఘాటన

గుడివాడ, మార్చి 13

"తెలంగాణావారి కిచ్చిన హామీలు అమలు పర్చలేక పోయినందుననే, నేడు ఈప్రాంతీయవిద్వేషాలు జనించాయి. అధికారంలో వున్న కాంగ్రెసుపార్టీ ఇందుకు పూర్తి బాధ్యత వహించాలి. ఇప్పుడైనా వెంటనే తెలంగాణా హామీలు అమలు జరపాలి" అంటూ గుడివాడలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలతరఫున జరిగిన బహిరంగసభలో మార్క్సిస్టునాయకులు శ్రీ మానికొండ సుబ్బారావు పేర్కొన్నారు.

న్యాయమైన ప్రజల కోర్కెలను ప్రక్కదారులు పట్టించేందుకే కాంగ్రెసు నాయకులు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు పేర్కొన్నారు.

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టు, కమ్యూనిస్టు (మార్క్సిస్టు)పార్టీల తరఫున సంయుక్తంగా జరుగుతున్న బహిరంగసభల క్రమంలో మార్చి 10 వ తారీఖున గుడివాడలో బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ బి. వి. రావు అధ్యక్షతవహించారు.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ప్రజా సమస్యలపై సంయుక్తంగా కలిసి పనిచేసేందుకు చేస్తున్న కృషి ఇంకా ముందుకు తీసుకు పోవాలని సభాధ్యక్షులు పేర్కొన్నారు.

జిల్లా కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కమిటీ కార్యదర్శి శ్రీ మానికొండ సుబ్బారావు ప్రసంగిస్తూ ఇంకా యిలా అన్నారు:

"ఆదిలో ఆంధ్ర రాష్ట్రావతరణను కాంగ్రెసువారే అడ్డుకుంటారు. కాని విస్తృతమైన ప్రజా పుద్యమంముందు వారు నిలవలేకపోయారు. ఎన్నో త్యాగాలుచేసి విశాలాంధ్ర సాధించుకున్నాం. కాని తెలంగాణా వారికిచ్చిన హామీలను అధికారంలోవున్న కాంగ్రెసువారు అమలు పర్చకపోవడం ద్వారానే నేడు ఈ విషమపరిస్థితులు సంభవించాయి.

ఈ స్థితిలో విశాలాంధ్ర సమైక్యతను కాపాడుటలో ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ముందువరుసలో నిలవడం జరిగింది. ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య సిద్ధాంత విబేధాలున్నప్పటికీ ప్రజా సమస్యలపై ఐక్యంగా పని చేయుటకు సిద్ధమౌతున్నాయి.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ - నేడు ప్రజా సమస్యలను, న్యాయమైన ప్రజల కోర్కెలను ప్రక్కదారి పట్టించేందుకే కాంగ్రెసువాదు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని వివరంగా విమర్శించారు.

ఆంధ్రప్రాంతం కన్నా తెలంగాణా ప్రాంతం అన్ని రంగాలలో ఎలా వెనుకబడి వుందో సోదాహరణంగా శ్రీ దాసరి నాగభూషణరావు వివరించారు.

తెలంగాణా హామీలను అమలుజరుపాలని ఆంధ్ర సమైక్యత కాపాడబడాలని ఆయన తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.

గుడివాడ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అట్లూరి సీతారామయ్య ప్రసంగిస్తూ, దేశంలో నిరుద్యోగం అనుదినం పెచ్చుపెరిగిపోతున్నదని. ఇందుకు బాధ్యత పూర్తిగా అధికారంలోవున్న కాంగ్రెసు వారే వహించాల్సి వుండగా - తెలంగాణాలో నిరుద్యోగం పెరిగేందుకు ఆంధ్ర ప్రాంతం వారే కారణమని కొందరు కాంగ్రెసు నాయకులు రెచ్చగొట్టడం సిగ్గుచేటైన విషయమని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణాలోని కాంగ్రెసు నాయకులు ఒకరకమైన ప్రకటన - అలాగే ఆంధ్రలోని కాంగ్రెసు నాయకులు మరొక రకమైన ప్రకటనలుచేసి - వాతావరణాన్ని విషతులుషితం చేశారని ఆయన విమర్శించారు.

ఈ సభలో జిల్లా కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ పుట్టగుంట సుబ్బారావుకూడా ప్రసంగించారు.

బర్మానుండి వచ్చిన మొత్తం 547 కుటుంబాలకు పునరావాస సౌకర్యం కల్పించినందున శిరిడుమల్లిలోని బర్మా కాంటీనులు బిరిగాన్ని మూసివేశామని జిల్లా కలెక్టరు శ్రీ హరి భాస్కర్ ఈ నెల 11 న పత్రికా విలేకరులతో చెప్పారు.

మంగళగిరి వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల

మంగళగిరి, మార్చి 13

కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెటుధర్మమా అని మంగళగిరిలో కిరసనాయిలు లీటరు 90 పైసలు అయింది. మొదటి రెండు రోజులు అసలు కిరసనాయిలు దొరకలేదు. ఎందుకు కిరసనాయిలు అకస్మాత్తుగా బజారు నుంచి మాయమైందో అర్థంకాకసామాన్యుడు తికమకపడ్డాడు. రెండురోజుల తరువాత లీటరు 90 పైసలతో కిరసనాయిలు సామాన్యుడికి దర్శన మిచ్చింది ఇపుడు సామాన్యుడిపై దయదర్శినట్లుగా లీటరుకు పన పైసలు ధరతగ్గి 80 పైసలు అమ్ముతున్నది.

బాలసంఘ సమావేశం

మంగళగిరిలో బాలసంఘం సమావేశం శ్రీ దామర్ల కనకసుందరరావు అధ్యక్షతను ఇటీవల జరిగింది.

బాలల పనిహృదయాలలో పెంపొందవలసిన మంచి భావాలను గురించి నేటి బాలురే రేపటి ఉత్తమ పౌరులుగా రూపొందటానికి అలవర్చుకొనవలసిన మంచితనం గురించి, ప్రారంభోత్సవంలో శ్రీ వణికిపురధాంగపాణి వివరించారు. తరువాత సంఘం అధ్యక్షుడుగా శ్రీ అవ్వారు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ కోసూరి సుబ్బారావు, కార్యదర్శిగా, శ్రీ పుడతా కృష్ణమోహన్రప్రసాదు, సహాయ కార్యదర్శిగా శ్రీ కూరపాటి రామారావు, కోశాధికారిగా శ్రీ ప్రగడ నరశింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

తిరుణాలలో కమ్యూనిస్టు పార్టీ నిధి వసూలు

మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి తిరుణాల సందర్భంలో కమ్యూనిస్టు కార్యకర్తలు హుండీలద్వారా రు. 20.78 పైసలు నిధి వసూలు చేశారు.

కృష్ణా సిమెంటు కంపెనీ కమ్యూనిస్టుశాఖా సమావేశం

గుంటూరు తాలూకా కృష్ణా సిమెంటు కంపెనీలో కమ్యూనిస్టుశాఖ జనరల్‌బాడీ సమావేశం 8 వ తేదీ జరిగింది. తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ ఆసుల శివరామకృష్ణయ్య రాష్ట్ర, జిల్లా కమ్యూనిస్టు సమితుల నిర్ణయాలు గురించి వివరించారు. పార్టీసభ్యత్వ క్యాంపెయిన్‌ను శాఖపూర్తిచేసిన సందర్భంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ నిధి రు. 500/- వసూలు చేయాలని నిర్ణయం తీసుకొన్నారు.

పరిచయం

విమాన చోదకురాలు

కుమారి దర్శా బెనర్జి

శాసనసభకు మిశ్రా అనర్హత

మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 12

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా నేటి నుండి ఆరు సంవత్సరాల వరకు రాష్ట్ర శాసనసభ సభ్యుడుగా వుండటానికి వీలులేదని రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు యిచ్చింది.

1963 లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో పి. ఎస్. పి. సభ్యులతో పోటీ చేసి శ్రీ మిశ్రా గెలిచారు. శ్రీ మిశ్రా ఎన్నికను సవాల్‌చేస్తూ పి. ఎస్. పి. సభ్యుడు వేసిన రిట్‌పై హైకోర్టు ఈ తీర్పు ఇచ్చింది

మధ్యప్రదేశ్‌లో త్వరితంగా వస్తున్న రాజకీయ మార్పులపై ఈ తీర్పు ప్రభావం గణనీయంగా వుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శాసనసభలో కాంగ్రెసుకు మెజారిటీ వున్నదనీ, ముఖ్యమంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న శ్రీ మిశ్రాకు తీర్పువల్ల తీరని ఆశాభంగం కలిగింది.

సుప్రీంకోర్టునుండి తాత్కాలికస్టే తెచ్చుకోకుండా, ఆయన శాసనసభలో కూర్చుండడానికి వీలులేకుండా పోయింది

ఎన్నికల నియమావళిలో తెలిపిన మొత్తం కన్నా ఎన్నికల ప్రచారానికి ఎక్కువగా ఖర్చు చేసిందంటూ అవినీతి వర్యలక్రిందికే వస్తుందని కోర్టు తీర్పు యిచ్చింది

రక్షణను కోరుతూ 37 మంది సభ్యుల అభ్యర్థన

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్ దళ్ నుండి తొలిగిన 42 మంది శాసనసభ్యుల్లో 37 మంది నేటి రాత్రి గవర్నర్ రక్షణను కోరారు.

తమను అవమానపరచడంగానీ, ఎత్తుకు పోవడంగానీ జరుగవచ్చునని వారుభయాన్ని వెలిబుచ్చారు.

రక్షణకోరినవారిలో తిరిగి కాంగ్రెస్‌లో చేరినవారూ, కొత్తగాఏర్పడ్డ ప్రగతిశీల విధాయక్ దళ్ పార్టీ సభ్యులువున్నారు.

శాసనసభ్యుల షిఫ్రాంతి గృహంలో సంయుక్త సమావేశం జరిగిన అనంతరం వారు శ్రీ డి. పి. మిశ్రా, మరో 111 మంది కాంగ్రెస్ సభ్యులతో రాజభవన్‌కు వెళ్ళారు.

బీహార్ ముఖ్యమంత్రికి నిర్ణయాధికారం

న్యూఢిల్లీ, మార్చి 12

బీహారు మంత్రివర్గంలోరాం హర్‌రాజాను చేర్చు వదంవల్ల ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తగిన నిర్ణయం చెయ్యవలసిందిగా బీహారు ముఖ్యమంత్రి హరిహరసింగ్‌కు. కాంగ్రెసు కార్యవర్గం నేడు అధికారం యిచ్చింది.

హరిహరసింగ్ నేటిసాయంత్రం ఢిల్లీ వెళ్ళి, కాంగ్రెసుకార్యవర్గ అత్యవసర సమావేశానికి హాజరయ్యారు. బీహారు సమస్యపై పుదూచు 50 నిమిషాలపాటు కార్యవర్గ సమావేశంలో చర్చలు జరిగాయి.

బీహార్‌లో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా అవసరమైన చర్యను ముఖ్యమంత్రి తీసుకుంటారని కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప పత్రికల వారికి చెప్పారు.

ఏదైన నిర్ణయం చేసేటప్పుడు తనతో సంప్రతిస్తారని నిజలింగప్ప పత్రికల వారికి చెప్పారు.

హల్‌జార్ఖండ్ సహాయ నిరాకరణ

పాట్నా, మార్చి 12

బీహారు శాసనసభ స్పీకరు ఎన్నిక సందర్భంగా, నిన్న హల్‌ఝార్ఖండ్ పార్టీ నాయకుడు శ్రీ జయపాల్ సింగ్ ఆ పార్టీకి చెందిన 7 గురు శాసన సభ్యులు, శాసన సభకు గైరు హాజరు అయ్యారు. తమ పార్టీ కాంగ్రెసును బలపరచడానికి తాను సిద్ధపడ, చేయదలచినట్లు ఆయన ప్రకటించారు.

తమ పార్టీ కాంగ్రెసుకు వ్యతిరేకమనీ, యీ ప్రభుత్వాన్ని తొలగించేందుకు మొదటి అవకాశాన్ని తాము వినియోగించుకుంటామనీ, నిన్నరాత్రి ఆయన చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెసు నాయకత్వాన ఏర్పడే మిశ్రమ ప్రభుత్వానికి ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు.

బెంగుళూరులో ముగ్గురు శాసన సభ్యుల అరెస్టు

బెంగుళూరు, మార్చి 12

నేటి రాత్రి యిక్కడ పోలీసులు ముగ్గురు శాసనసభ్యులను, మరో ఆరుగురు యువకులను అరెస్టు చేశారు. మైసూరు గవర్నరు శ్రీ జి. యస్. ఢిల్లన్ కాంగ్రెసు ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా, వారు ప్రదర్శనలు జరపడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

శ్రీయుతులు టి. ఆర్. రామన్న (జనతాపక్ష), పిల్ సాబాన్ (ఇండి) ఎం. ఎస్. కృష్ణన్ (కమ్యూ) అరెస్టుచేయబడిన శాసనసభ్యులు. తర్వాత వీరందరిని బెయిలుపై విడుదలచేశారు.

కాంగ్రెసుకమిటీ తన వార్షిక ప్రదర్శనను జనవరోజాదానికి ప్రయత్నం హామిని రేజుయి నందుకు నిరసనగా సినిమాలు యిస్తూ వారు ప్రదర్శనలు జరిపారు

విశాఖ జింక్‌శుద్ధి ఫ్యాక్టరీ సమస్య

శాసనమండలిలో చర్చ

హైదరాబాద్, మార్చి 12

విశాఖ జింక్ శుద్ధి కర్మాగారం ఏర్పాటు విషయంపై ముఖ్యమంత్రి, ప్రధానితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే వున్నారని నేడు రాష్ట్రశాసన సభలో పరిశ్రమలమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి జింక్ శుద్ధి కర్మాగారం ఏర్పాటుపై చేసిన ప్రకటనపై రాజ్యసభకో కేంద్రమంత్రి విశదీకరించారనీ. ఫ్యాక్టరీకి కావలసిన వనరులు సరిగా లేనందున ప్రతిపాదనను తిరిగి సమీక్షిస్తున్నామని తెలిపారని శ్రీ గురుమూర్తి వివరించారు.

క్రేన్ ప్రాజెక్టు

హాలెండ్ సంస్థ ఆర్థిక, సాంకేతిక భాగస్వామ్యంతో విశాఖలో క్రేన్ ప్రాజెక్టును నిర్మిస్తామని న్యూఢిల్లీ ఫైర్‌పవన్ సంస్థ ఒక ప్రతిపాదన అందజేసిందని మంత్రి తెలిపారు.

దీనిపై 2 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించగానే ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమౌతుందనీ, యంత్రాల దిగుమతి జరుగుతుందని ఢిల్లీ సంస్థ తెలిపింది.

రాష్ట్ర పరిస్థితిపై చర్చ వాయిదా

హైదరాబాదు, మార్చి 12

శాసనమండలిలో రాష్ట్ర పరిస్థితిపై ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు వి. రామారావు (జనసంఘ్) నందూరి ప్రసాదరావు (మార్క్సిస్టు) వై. వి. కృష్ణారావు (కమ్యూనిస్టు) కె. రోశయ్య (స్వ) సుబ్రహ్మణ్యం (ఇండి) ప్రతిపాదించినతీర్మానంపై చర్చజరగవలసి వుండగా తెలంగాణా మంత్రులు విధులపై కుమార్ లలిత్ రిపోర్టు అందకుండా చర్చించి ప్రయోజనం లేదని చెప్పినందువల్ల ఆ చర్చను 14, 15 తేదీలకు వాయిదా వేశారు.

తరువాత బడ్జెట్‌పై చర్చ మరల ప్రారంభమైంది. శ్రీ కె. రామకృష్ణారెడ్డి (కాం) మాట్లాడుతూ కరువుసహాయంపై ప్రభుత్వం యిప్పటికి రు. 17 కోట్లు ఖర్చు చేసినా ప్రజలపై దాని ప్రభావం లేదు అన్నారు.

కరువుప్రాంతాలలో రెమిషన్ ఇవ్వకపోగా తక్కావీ రుణాలను వసూలుచేశారని అన్నారు.

కొత్తరిగ్గు ఏమిచేయుట లేదని ఆయన చెప్పారు. సభ రేపటికి వాయిదాపడింది.

ఆర్. టి. సి. బస్సు దగ్ధం

హైదరాబాదు, మార్చి 12

నేటి రాత్రి 11గంటల సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో ఒక ఆర్. టి. సి. బస్సుకు దుండగులు నిప్పు పెట్టారు.

దుండగుల ముఠా విశ్వవిద్యాలయ క్వార్టర్ల వద్దగల రీజినల్ రిక్రియేషన్ లేబొరేటరీనుండి జరజక్‌పూరా బస్సుడిపోకు తిరిగి వెడుతున్న బస్సును ఆపి, బస్సులో నిప్పుంచినిప్పు క్రిందికి దిగవలసిందిగా ఆదేశించారు. తర్వాత వారు బస్సుపై పెట్రోలు పోసి, బస్సును తగులపెట్టారు. వారు ముఖాలకు గుడ్డలు కప్పుకుని చిన్నకారులో వచ్చారు. బస్సులోని కొన్నిసీట్లుమాత్రం అంటుకు పోయాయి

సమ్మె కొనసాగింపుకు గుంటూరు హౌస్ సర్జన్ల నిర్ణయం

గుంటూరు, మార్చి 12

గుంటూరు హౌస్ సర్జన్లు ప్రారంభించిన నిరవధికసమ్మెనేడు 10వరోజుకుచేరుకున్నది. కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మెను కొనసాగించాలని ఈరోజు సమావేశమైన హౌస్ సర్జన్లు నిర్ణయించారు.

తమ న్యాయమైన కోర్కెలను బలపరచవలసిందిగా హౌస్‌సర్జన్ అసోసియేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. సమ్మెవలన అనేకమంది రోగులను డిస్‌చార్జి చేస్తూ అత్యవసర కేసులను మాత్రమే అస్పత్రిలో చేర్చుకుంటున్నారు. అయితే వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియకుండా చేసేందుకు అస్పత్రి అధికారులు అస్పత్రి సక్రమంగా పనిచేస్తున్నదని చెప్పుకుంటున్నారు

శాంతియుతంగా జరుగుతున్న సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు నిన్నపోలీసులు శాసన సభముందు జరిపినలాఠీఛార్జీని అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా అరెస్టుఅయిన నలుగురినివెంటనే విడుదల చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నది. పోలీసులు జరిపినదౌర్జన్య చర్యలను ఈ రోజు సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

సివిల్ అసిస్టెంట్ల విమర్శ

పోలీసుల అత్యాచారాలను గుంటూరు సివిల్ అసిస్టెంటు సర్జన్లు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు తీవ్రంగా ఖండించారు

కేవు సివిల్ అసిస్టెంట్లు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల సమావేశం జరుగుతున్నది.

మంగళగిరిలో చిన్నకారు ప్రమాదం

ఒకరికి తీవ్రంగా గాయాలు

మంగళగిరి, మార్చి 12

మంగళగిరి ట్రావెలర్స్ బంగాళావద్ద నేటి ఉదయం సంభవించిన చిన్నకారు ప్రమాదంలో శ్రీ నూతలపాటి వెంకయ్య తీవ్రంగా గాయపడ్డారు.

కారు డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

తాతా ఎరువుల కర్మాగారం

కేంద్ర పరిశీలన

అహమ్మదాబాద్, మార్చి 13

తాతా కంపెనీవారు రాష్ట్రంలో నిర్మించదలచిన ఎరువుల కర్మాగారం విషయంలో కేంద్ర ప్రభుత్వం శుద్ధి పర్యలు జరుపుతున్నట్లు, పారిశ్రామిక, ఆర్థికశాఖ మంత్రి శ్రీ జస్వంత్ మెహతా నిన్న రాష్ట్ర శాసన సభలో తెలియజేశారు.

రాష్ట్రంలోని పౌ రాష్ట్ర ప్రాంతంలో నిర్మించవలసినకర్మాగారం విషయంలో అన్ని సమస్యలు పరిష్కారమౌతాయని తాను భావిస్తున్నట్లు తెలియజేశారు. తన శాఖకు చెందిన 18 కోట్ల బడ్జెట్ డిమాండ్లపై ప్రసంగిస్తూ మంత్రిపై విషయాన్ని తెలియజేశారు. మాజీ వాణి ఓటుద్వారా బడ్జెట్ డిమాండ్లను శాసన సభ ఆమోదించింది.

కోయిలి రిఫైనరీ ఉత్పత్తిశక్తిని 5 మిలియన్ టన్నులకు పెంచవలసిందిగా, కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో నూనె పనులు అధికంగావున్న దృష్ట్యా మరియొక రిఫైనరీ స్థాపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

బొంబాయిలోని నూనెశుద్ధి కర్మాగార ఉత్పత్తిశక్తిని అదనంగా 1 లక్ష 14 వేల బారెల్సుకు పెంచుటకు కేంద్ర ప్రభుత్వము బర్మా షెల్‌కంపెనీకి అనుమతియిచ్చినట్లువిదేశ వర్తకశాఖవచ్చినవారు ఎన్నుపేర్కొనిగుజరాత్‌లో రెండవ నూనెశుద్ధి కర్మాగార స్థాపనకు అవకాశంలేదని పి. యస్.పి. సభ్యులు శ్రీ ననక్ మెహతా తెలియజేశారు. ఆ విషయాన్ని గురించి తన కెలాంటి సమాచారం అందలేదని మంత్రి తెలియజేశారు.

కొయాలి నూనెశుద్ధి కర్మాగారం పెట్రో రసాయనిక పరిశ్రమలను త్వరలో ఆమోదం చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని వప్పించుటకు రాష్ట్రప్రభుత్వము ప్రయత్నిస్తుందని మంత్రి హామీయిచ్చారు.

అమ్మకపుపన్ను బిల్లును సహేతుకంగా రూపొందించుటకు ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టటానికి వీలులేదని చెప్పారు. ఆ బిల్లును అమలుపరచుటకు త్వరలో శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. వివిధ కేంద్ర మంత్రిత్వశాఖలు బిల్లును గురించి వివరణలు కోరినందువల్ల ప్రస్తుత సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టలేక పోతున్నట్లు ఆయన తెలిపారు.

బొంబాయిలో శివసేన దాడుల వివరాలు

బొంబాయి, మార్చి 12

గత నెలలో బొంబాయిలో 19 హోటళ్ళపై శివసేన దాడులు జరిపాయి. వాటిలో 56 హోటళ్ళు దక్షిణ భారతీయులవే.

నేడు మహారాష్ట్ర శాసనసభలో డిప్యూటీ హోంమంత్రి శ్రీ కె. పి పాటిల్ ప్రకటన చేశారు. ఆయన నేడే యీ సమస్యపై ఒక ప్రకటన చేస్తారు.

శివసేన దుండగులు 201 సార్లుపై దాడులు జరిపారు. వాటిలో 18 సార్లు దక్షిణ భారతీయులవే.

ఇళ్ళు, భూములు వగైరాలు తగులబెట్టినందుకు. లూటీలు జరిపినందుకు మొత్తం 348 మంది దుండగులు అరెస్టు చేయబడినట్లు వాటిలో తెలిపారు. 870 మంది శివసేన వాలంటీర్లు అరెస్టు చేయబడ్డారు.

అస్ఘర్ ఖాన్ వాకౌట్

రక్షణమంత్రి విమర్శకు నిరసనగా రౌండ్‌టేబుల్ సభనుండి

కరాచీ, మార్చి 12

పాకిస్తాన్‌లో జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశం నుండి ఎయిర్‌మార్షల్ అస్ఘర్‌ఖాన్ రక్షణమంత్రి విమర్శకు నిరసనగా నేడు వాకౌటు చేశారు.

తన చిత్తశుద్ధి, దేశభక్తిపై సందేహాలు వెలిబుచ్చుతూ మంత్రి చేసిన ప్రకటనకు ప్రతిపక్ష నాయకుడు ఎయిర్‌మార్షల్ అస్ఘర్‌ఖాన్, తీవ్ర వ్యతిరేకతతెలిపి, వాకౌట్ చేశారు.

తనపై చేసిన ప్రకటనను అడ్మిరల్‌ఖాన్, ఉపసంహరించుకోకపోతే, తాను రావల్పిండి సభనుండి వెళ్ళిపోతానని సమావేశంలో అస్ఘర్‌ఖాన్ తెలిపారు.

పాకిస్తాన్‌లో కొనసాగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనను అణచడమన్నదే ప్రతిపక్షాలపై చర్య తీసుకుంటానని తాను నిన్నచేసిన బెదరింపుకు పాకిస్తాన్ హోం, రక్షణమంత్రి అడ్మిరల్ ఎ. ఆర్. ఖాన్ నేడు వివరణ వ్యక్తంచేశారు.

ప్రతిపక్ష నాయకుల మనస్సులో గాయపరచిన తన ప్రకటనలోని భాగాలను అడ్మిరల్ ఖాన్ ఉపసంహరించుకున్నట్లు నాలుగోజాల పాటు జరిగిన రౌండుటేబుల్ సమావేశం అనంతరం ఆయూబ్‌ఖాన్, ప్రతిపక్ష నాయకులు చేసినసంయుక్త ప్రకటనలో తెలియజేశారు

రావల్పిండిలో జరుగుతున్న రౌండుటేబుల్ సభ రేపటికి వాయిదావేయబడింది. నేడు సుమారు 3 గంటల పాటు సమావేశం జరిగింది.

సైనికుల తరలింపు

తూర్పు పాకిస్తాన్‌లో యీ వారంలో జరిగిన పటనలో 20 మంది కలిపోయిన కూడా యీ సమావేశంలో పాల్గొంటారు.

అనంతరం, అక్కడ తిరిగి శాంతి పరిస్థితిని నెలకొల్పేందుకు ఎమార్‌పూర్‌కు నేడు సైన్యాలు పంపబడ్డాయి.

అక్కడ జరిగిన పటనల్లో 15 యిండ్లు అంటుకుపోయాయి.

అంతరిక్ష సమస్యపై అమెరికా, సోవియట్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 12

అంతరిక్ష పరిశోధనల సందర్భంగా జరిపే ప్రయోగాలలో సంభవించే నష్టాలవిషయంలో అభిప్రాయ భేదాలను పరిష్కరించుకోవడానికి జెనీవాలో రేపటినుండి సోవియట్, అమెరికాల సంప్రతింపులు ప్రారంభమౌతాయి.

ఒక అరిన దేశంలో, అంతరిక్ష ఎరిశోధనలకు సంబంధించిన దేశంలో అంతరిక్ష పరిశోధన దేశాల సమావేశ పవడం యిదే ప్రథమం.

లోగడ భారత అధ్యక్షతన జరిగిన బ్రహ్మ కమిటీలో యిదే సమస్యపై తీర్మానాలు ప్రవేశపెట్టిన హంగరీ, బెల్జియం ప్రతినిధులు [illegible] సంప్రతింపులు [illegible]

శ్రీ చంద్ర రాజేశ్వరరావు పర్యటన కార్యక్రమం

విజయవాడ, మార్చి 12

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఈ క్రింద తెలిపినవిధంగా బహిరంగసభల్లోను, పార్టీ జనరల్‌బాడీ సమావేశాలలోను పాల్గొంటారు.

మార్చి 15 వ తేదీన గుంటూరు బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

మార్చి 16 వ తేదీన గుంటూరుజిల్లా పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొంటారు.

మార్చి 16 వ తేదీ సాయంత్రం విజయవాడ బహిరంగసభలో ప్రసంగిస్తారు.

18 వ తేదీన తణుకులో జరిగే సభ్యుల గోదావరిజిల్లా పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశంలోపాల్గొంటారు. అదే తేదీ రాత్రి అక్కడజరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు.

"రిట్రెంచ్‌మెంటు వ్యతిరేక దినం"

శ్రీ రామకృష్ణారావు ప్రకటన

ఏలూరు, మార్చి 11

ఈనెల 16 వ తేదీన సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు "రిట్రెంచ్‌మెంటు వ్యతిరేక దినం" జరపాలని, ఉపాధ్యాయులసమస్యలపై పిఠాపురిలో సంతకాలుసేకరించి ఈనెల 16 లోపల ముఖ్యమంత్రికి విద్యాశాఖమంత్రికి విద్యాశాఖ కార్యదర్శికి, డైరెక్టరుకు, పంపాలని పశ్చిమ గోదావరిజిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ మూగంటి రామకృష్ణారావు నేడు ఒక పత్రికా ప్రకటన గావించారు.

మహారాష్ట్ర మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

బొంబాయి మార్చి 12

నేడు మహారాష్ట్ర శాసనసభలో శ్రీ వి.పి. నాయక్ నాయకత్వం క్రిందగల కాంగ్రెస్ మంత్రివర్గంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది.

పార్లమెంటరీ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 12

అస్సాం పునర్వ్యవస్థీకరణ చట్టరద్దు బిల్లుపై పార్లమెంటు సంయుక్త కమిటీ నివేదికను ఆ కమిటీ చైర్మన్ నేడు లోక్‌సభకు సమర్పించారు.

ఒకరోజు రాజ్యసభ పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 12

రాజ్యసభ సమావేశం మార్చి 31 వరకు ఒకరోజు పొడిగింపబడినట్లు నేడు రాజ్యసభలో డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వైలెట్ ఆల్వా ప్రకటించారు.

బడ్జెటుపై సాధారణచర్చకు 15 గంటలు సభానిర్వహణ కమిటీ కేటాయించినట్లు తెలిపారు.

కచ్చాతీవు దీవిపై చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 12

కచ్చాతీవు దీవిపై భారతదేశపు సార్వభౌమాధికారం గురించి తమిళనాడు ప్రభుత్వం ఇచ్చిన సాక్ష్యాధారాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోకసభలో విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ లిఖితపూర్వక సమాధానంలో చెప్పారు

తమిళనాడు ప్రభుత్వంతోసహా పలువర్గాల నుండి దీనికి సంబంధించిన ఆధారాలు ఇంకా పొందవలసి వుందన్నారు.

ఈ విషయమై భారత్-సింహళం ప్రతిపత్తుల మధ్య చర్చలు జరుగుతుండగా ఆవిషయానికి సంబంధించిన సమాచారం సభముందుంచడం సంచితికాదని ఆయన చెప్పారు.

శ్రీ మీర్ ఖాసింకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 13

జమ్మూ-కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా విషయంలో శ్రీ మీర్‌ఖాసింను తొందరపడవలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కోరినట్లు తెలుస్తోంది.

శ్రీ ఖాసింతోను, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌తోను ప్రధాని టెలిఫోన్‌లో సంభాషణలు జరిపారు.

శ్రీ మీర్‌ఖాసిం అధ్యక్షపదవి కొనసాగించేటట్టుగా ఆయనకు నచ్చజెప్పాలని ప్రధాని రాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

నిండుసంసారం వ్యాసరచన పోటీ ఫలితాలు

విజయవాడ, మార్చి 13

విజయవాడ ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం నిర్వహించిన 'నిండుసంసారం' వ్యాసరచన పోటీలో ఈ క్రిందివారు ఎంపికయినట్లు నిర్ణయింపబడ్డారు:

(పదమూడుమంది:- ఇ. టి. రామారావు [illegible])

[illegible] (హైదరాబాద్), [illegible] (బీమవరం) [illegible]

"విశాలాంధ్ర ఐక్యత పరిరక్షణ మన కర్తవ్యం"

—శాసనసభలో శ్రీ జి. శివయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 13

విశాలాంధ్ర సమైక్యతను కాపాడటం ఉభయ ప్రాంతాలలోని ప్రజల, ప్రజాప్రతినిధుల ప్రథమ కర్తవ్యమని నేటి శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చలో కమ్యూనిస్టుపక్షసభ్యులు శ్రీ జి. శివయ్య ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీ శివయ్య నిన్న కొంతసేపు ప్రసంగించిన తరువాత సమావేశం ముగిసింది. నేడు ఆయన తన ప్రసంగాన్ని కొనసాగించారు

తెలుగు ప్రజలు ఒకరి నొకరు ద్వేషించుకొనడం ఆంధ్ర దేశానికి మాయనిమచ్చ అని ప్రస్తుత పరిస్థితి అంతటికి బాధ్యత కాంగ్రెసు ప్రభుత్వానిదేనని అన్నారు.

భాషావాదులు, బూర్జువాలకు వ్యతిరేకంగా ప్రజాచైతన్యం పెరుగుతున్నది. ప్రజలను ఆర్థిక సమస్యల వైపునుంచి మళ్ళించడానికి ప్రస్తుతం ప్రజలలో వచ్చిన ఆందోళనను భాషాప్రయోజనాలు పక్కదార్లకు మళ్ళిస్తున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణా రక్షణను అమలు జరపాలని ఆయన అన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు 5 సంవత్సరాలకు బృహత్తర ప్రణాళికను తయారు చేయాలి. ప్రజాకోర్కెను పరిష్కరించక వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పూనుకోవిషయంలో ప్రజలు ఎన్నికల ద్వారానే ఈ ప్రభుత్వాన్ని కూలద్రోస్తారని అన్నారు.

శ్రీమతి అనసూయరెడ్డి (కాం) ప్రసంగిస్తూ, ప్రస్తుత విచ్ఛిన్నకర ఉద్యమానికి వెనుకవున్న వారిని బయటకులాగి శిక్షించాలన్నారు.

తెలంగాణా వారికి ప్రత్యేకంగా రక్షణలను ఇవ్వడం సబబుకాదని అన్నారు.

అమృతభరితమైన విశాలాంధ్రను నిలబెట్టడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు.

రాయలసీమలో కనీసం మంచినీటి కొరతను తీర్చాలని అన్నారు. శ్రీమతి గాడ్గిల్ (కాం. నామినేటెడ్) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పేరును తెలంగాణాఅని మార్చితే ప్రజల మనోభావంలో మార్పు వస్తుందని అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి (రిపబ్లికన్) ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన నిషేధాన్ని రద్దుచేయాలన్నారు.

శ్రీ స్వర్ణ వేమయ్య ప్రసంగం

ప్రజల స్థితిగతులు మెరుగు కాకపోవడానికి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నమైన పరిస్థితులకు ప్రధానబాధ్యత ప్రభుత్వానిదేనని

ట్రేడ్‌యూనియన్ స్కూలు వాయిదా

హైదరాబాద్, మార్చి 13

మార్చి 18 నుండి 24 తేదీవరకు జరుగుతుందని ప్రకటించబడిన విశాలాంధ్ర ట్రేడ్‌యూనియన్ పార్టీ స్కూలు అనివార్యమైన పరిస్థితులలో మరోసారి వాయిదా వేయడమైనది.

రక్తసిక్తమైన దశాబ్దం

న్యూఢిల్లీ, మార్చి 13

1958 నుండి 67 వరకు ఈ దశాబ్ద కాలం గత 7 దశాబ్దాలతో పోల్చిచూస్తే అత్యంత రక్తసిక్తమైందని తేలింది.

ఈ 7 దశాబ్దాలలో మొత్తం 128 సంఘర్షణలు జరుగగా ఈ దశాబ్దంలోనే 45 సంఘర్షణలు - అంటే 35 శాతం జరిగాయి.

1898 నుండి ప్రపంచం మొత్తంపై జరిగిన సంఘర్షణలలో ఆసియాలో అతి హెచ్చు జరిగాయి.

ఆసియాలో 40 సంఘర్షణలు జరిగితే ఆఫ్రికాలో 33, పశ్చిమాసియాలో 22 సంఘర్షణలు సంభవించాయి.

లండన్‌కు చెందిన ఒక సంస్థ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్) ఈ వివరాలను ఒక పత్రంలో వెల్లడించింది.

సంఘర్షణ అనే పదాన్ని తీవ్రతలో "ఒక దేశానికి లేక వర్గానికి చెందిన సాయుధ సేనలు తమపై లేక గాయపరచే ఉద్దేశ్యంతో యుద్ధాలకు చెందిన ఆయుధాలను వాడినప్పుడు ఏర్పడిన పరిస్థితి" అని నిర్వచించారు.

ప్రపంచంలో సంఘర్షణలుగా జాబితాలో చేరిన 128లోను భారత పాకిస్తాన్ ఉపఖండంలో మొత్తం 9 వివాదాలని పేర్కొన్నారు. వాటిలో నాగా తిరుగుబాటు గోవా ముట్టడి, చైనా దురాక్రమణ, కచ్ సంఘర్షణ, భారత - పాకిస్తాన్ యుద్ధాలను పేర్కొన్నది.

భారత ఉపఖండంలో జరిగిన మొట్టమొదటి పర్యవసానం ఈ వ్యాసం "అమృత పర్ సంపదనను" పేర్కొన్నారు. అందు పాల్గొన్న రెండు పక్షాలను 'భారత ప్రభుత్వము' 'దాడులు జరిపిన భారతీయులు' అని పేర్కొనడం ఆశ్చర్యకరంగా ఉంది.

ఈ వ్యాసాన్ని రచించిన రేడ్‌ఫుడ్ బ్రిగింపుల్ ఈ విధంగా అన్నారు: "ప్రపంచం నేడు సంఘర్షణలకు ఎంతో ఆదరణీయంగా పరిస్థితిలోనుంది ఉగ్రవాదులు, దళితులకు పేదలకు మధ్య గ[illegible] ఎదురు పర్యవసానాలు జరగ పెనుగులాట, నివృత్తుల్లో మరింత అస్థిరపరిస్థితులను సృష్టించి జేయవచ్చును."

రక్షణ మంత్రి వర్గంలో కమ్యూనిస్టుపార్టీకి డి.ఎం.కె. ఆహ్వానం

మద్రాసు, మార్చి 12

పుదుచ్చేరి మంత్రివర్గంలో కమ్యూనిస్టుపార్టీకి ఒక స్థానం యిస్తున్నట్లు డి. ఎం. కె. అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎన్. వి. నటరాజన్ నేటి రాత్రి పి. టి. ఐ. కి తెలిపారు.

మంత్రివర్గంలో కమ్యూనిస్టు సభ్యుణ్ణి కో-ఆప్టు చేసుకుంటామని ఆయన అన్నారు.

పుదుచ్చేరి మంత్రివర్గం ఆదివారంలో డి. యం. కె. మంత్రివర్గంగా వుంటుంది. మిశ్రమ మంత్రివర్గంగా వ్యవహరించబోదని ఆయన చెప్పారు.

మొత్తం ఆయిదుగురుపుంటారని మిగతా నలుగురు మంత్రులు డి. ఎం. కె. సభ్యులు వుంటారని శ్రీ నటరాజన్ అన్నారు.

మంత్రివర్గం డి. ఎం. కె. విధానాలనే అమలు పరుస్తుందని, కనీస కార్యక్రమం ఏమీ వుండబోదని ఆయన చెప్పారు.

ఈ సర్దుబాటును కమ్యూనిస్టు నాయకులు దాదాపు అంగీకరించారని. రేపు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ముందు ఈ విషయాన్ని వుంచనున్నారని ఆయనఅన్నారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ కళ్యాణసుందరమ్, శ్రీ వి. సుబ్బయ్యలతో నేటి రాత్రి చర్చలు జరిపానని డి ఎం. కె కు మద్దతు యిస్తామని వారు పునరుద్ఘాటించారని ఆయన అన్నారు. కమ్యూనిస్టుపార్టీ సమాదానం రేపు పది గంటలలోగా వస్తుందని ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

హౌస్ సర్జన్ల సమస్యలపై ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 12

జూలై మాసాంతంలోగా హౌస్ సర్జన్ల సమస్యను సానుభూతితో పరిశీలించి తగు చర్యలు గైకొంటామని నేటి శాసన సభలో బడ్జెట్‌పై చర్చ జరుగుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి హామీ కల్పించారని అన్నారు.

శాసన సభ ఎదుట నిరాహార దీక్ష జరుపుతున్న హౌస్ సర్జన్లను సరాసరిగా పరామర్శించడానికి వచ్చిన విద్యార

దామరమడుగు కొట్లాటలో యిద్దరి మృతి

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 12

నెల్లూరు జిల్లా, దామరమడుగు గ్రామానికి చెందిన పంచాయితీ స్థలంలో నిర్మింపబడిన ఒక గోడను పడగొట్టడానికి గ్రామస్థులలో కొందరు చేసిన ప్రయత్నం ఫలితంగా యీ నెల 9 న జరిగిన కొట్లాటలో యిద్దరు గ్రామస్థులు మృతిచెందారని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో చెప్పారు.

పంచాయతీచే కేటాయింపబడిన అస్థలంలో పరిశ్రమ నెలకొల్పేందుకై ప్రహరీ గోడకట్టిన వ్యక్తిపై కొందరు గ్రామస్థులు దాడిచెయ్యగా, మార్క్సిస్టుపార్టీ సభ్యుని నాయకత్వాన మరికొందరు ప్రతిఘటించారనీ, ఆ కొట్లాటలో గోడకట్టిన వ్యక్తి, మార్క్సిస్టు పార్టీ సభ్యుడూ వెన్నెంటనే మరణించారనీ, మరో 20 మంది గాయపడ్డారనీ కేసు నమోదు చెయ్యబడిందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

చర్చి గోడకూలి మరణించినవారికి నష్టపరిహారం

హైదరాబాదు, మార్చి 12

నెల్లూరులోని ఎ. బి. యం. చర్చి గోడ కూలి మరణించిన 8 మందికి రు. 75 లు పరిహారంగా యిచ్చామని మునిసిపల్ పరిపాలనా మంత్రి శ్రీ చెంచు రామానాయుడు నేడు రాష్ట్రశాసనమండలిలో చెప్పారు.

ఏ విధమైన విచారణ లేకుండా ముప్పు పొంచి అతిహీనమైన విధంగా 75 రూపాయలను నష్ట పరిహారంగా యివ్వటాన్ని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం ఈ సమస్యను విచారించి మృతుల కుటుంబాలకు నష్ట పరిహారాన్ని యింకా ఎక్కువ యివ్వాలని శ్రీ వై. వి. కృష్ణారావు అన్నారు. 75 రూపాయలు వారి దహనక్రియకు కూడా చాలవని మరో సభ్యుడు విమర్శించారు.

చర్చల మధ్యలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఒక్కొక్క కుటుంబానికి రు 250 మంజూరు చేస్తున్నామని ప్రకటించగానే కొందరు సభ్యులు కరతాళధ్వనులు చేశారు.

1972 నాటికి రాజకీయ విభజన

సంభవమని శ్రీ నంబూద్రిపాద్

తిరువనంతపురం, మార్చి 11

1972 సార్వత్రిక ఎన్నికల తరువాత ప్రభుత్వ అధినేతలు శ్రీమతి ఇందిరాగాంధీ గాని, శ్రీ మొరార్జీదేశాయిగాని వుండాలని వాంఛిస్తే కాంగ్రెసుపార్టీ, జనసంఘ్, స్వతంత్ర, యింకా అటువంటి అభివృద్ధి నిరోధక శక్తుల సహాయాన్ని పొందవలసి వుంటుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు.

మార్క్సిస్టుపార్టీ ఆధ్వర్యాన ఏర్పాటయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ 9 రాష్ట్రాలలో కాంగ్రెసు గుత్తాధిపత్యం బద్దలయిందని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు. తిరిగి 6 రాష్ట్రాలలో యితర పార్టీల సహకారంలేకుండా కాంగ్రెసు అధికారంలోకి రావటం అసాధ్యమని ఆయన అన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోరాడేందుకు కాంగ్రెసు నాయకత్వాన దేశమంతటా మితవాద అభివృద్ధి నిరోధక ఐక్య సంఘటన ఏర్పడే ప్రమాదం వున్నదని ఆయన ప్రజలను హెచ్చరించారు. సోషలిస్టు పార్టీల నాయకత్వాన ఏర్పడే అతివాదశక్తుల ఐక్య సంఘటన వెనుక సమీకృతం అవవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడటంవలన దేశ రాజకీయ పరిస్థితిలోనే అభినందించవగిన శకం ఏర్పడిందని అన్నారు. 1972 సార్వత్రిక ఎన్నికల అనంతరం కేంద్రంలో కనీసం బీహార్ మధ్యంతర ఎన్నికల అనంతరం ఏర్పడిన పరిస్థితిమాదిరి పరిస్థితి బహుశా ఏర్పడుతుందని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కాంగ్రెసుపార్టీ ఒక్కటే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. అయితే వారు ఎవరితో కలుస్తారని ప్రశ్నిస్తూ, సహజసిద్ధంగా మార్క్సిస్టుపార్టీతో కలవరని సమాధానంగా అన్నారు. ఉదాహరణకు సుబ్రమణ్యంవంటి వారి వ్యతిరేకత వున్నప్పటికీ కాంగ్రెసుపార్టీ జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో చేతులు కలుపుతుందని అన్నారు.

స్వతంత్ర, జనసంఘ్ వంటి అభివృద్ధి నిరోధక పార్టీలతో కాంగ్రెసు పొత్తు జరిగి సఫలయితే 1972 ఎన్నికల్లో మితవాద అభివృద్ధి నిరోధక సంఘటన అధికారంలోకి వచ్చే ప్రమాదం వున్నదని ఆయన హెచ్చరించారు.

రైల్వే ఉద్యోగులకు మంత్రి సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 13

సంతృప్తికరంగా సేవలు అందజేయడానికి రైల్వే అధికారులు, ఇతర ఉద్యోగులు తమ పూర్తి అధికారాలను ఉపయోగించాలని రైల్వే మంత్రి శ్రీ రామ్ సుభాగ్ సింగ్ నిన్న పేర్కొన్నారు.

ఒకవేళ ఎవరైనా కావాలని తప్పులు చేసినా, లేక అవినీతిగా ప్రవర్తిస్తున్నా తప్పించుకు పోలేరన్నారు.

అన్ని రైల్వేలకు చెందిన విభాగాల ఉద్యోగుల సభను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ పై విధంగా పేర్కొన్నారు.

రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ జి. డి. ఖాండెల్వాల్ మాట్లాడుతూ, నిర్విఘ్నసంస్థ విజయం వారు పట్టుకున్న ముద్దాయిలపైగాక, తప్పు చేస్తే తప్పించుకు పోలేరన్న విషయాన్ని ఉద్యోగులకు తెలియజేయడంలోనే వుందన్నారు.

కాశ్మీర్ కాంగ్రెస్ కార్యదర్శి రాజీనామా

జమ్మూ, మార్చి 12

కాశ్మీర్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు పదవికి మీర్ కాశిం రాజీనామా సమర్పించి, 24 గంటలు తిరగకముందే, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ తిలోదన్ దత్ రాజీనామా ఇవ్వడంతో, రాష్ట్ర కాంగ్రెస్‌లో సంక్షోభం మరింత తీవ్రరూపం ధరించింది.

తాజాపరిణామాలనుచూచి, శాసనసభలోని కాంగ్రెస్ సభ్యులు చెందుతున్న కలవరం వారి ముఖాల్లో స్పష్టంగా గోచరిస్తున్నది. ముఖ్యమంత్రి సాదిక్, ఆయన సహచరులు కనిపించకుండా కన్పిస్తున్నారు.

ప్రతిపక్ష తీర్మానం వోటమి

న్యూఢిల్లీ, మార్చి 12

మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సంయుక్త విధాయక్‌దళ్ కొత్తనాయకుని వెంటనే పిలవవలసిందుకు ఆపద్ధర్మ ముఖ్య మంత్రి సలహాపై శాసన సభను ప్రొరోగ్ చేసినందుకు గవర్నరును వెంటనే వెనక్కు పిలవ వలసిందిగా డిమాండు చేస్తూ, నేడు లోక్ సభలో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన తీర్మానం మూజువాణీ వోటింగ్‌తో త్రోసిపుచ్చబడింది.

ఈ సమస్యపై సుమారు రెండు గంటల పాటు జరిగిన చర్చలో గవర్నరు చర్యను హోం మంత్రి చవన్ చాల గట్టిగా బలపరిచారు. చవన్ సమాధానం యిస్తున్నంతసేపూ ప్రతిపక్షాలవాడు చవన్‌ను పరిహసిస్తూనే వచ్చారు.

బెంగాల్ - కేరళల సమష్టి కృషి

రాష్ట్రాలకు అదనపు అధికారాల సాధనకై

కలకత్తా, మార్చి 12

కేంద్రం నుండి రాష్ట్రాలకు మరికొన్ని అధికారాలను సాధించే నిమిత్తం కేంద్రంపై వత్తిడిచేసేందుకుగాను పశ్చిమ బెంగాల్‌తోబాటు కేరళ కూడా కృషి చేస్తుందని బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడు చెప్పారు.

ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఐక్యసంఘటన కమిటీ వచ్చే వారం సమావేశమై ఇందునిమిత్తమై రాజ్యాంగంలో సవరణల విషయమై మంత్రివర్గం సలహాలను పరిశీలిస్తుందని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థికసంబంధమైన చట్టబద్ధమైన అధికారాలు హెచ్చింపాలని మార్క్సిస్టు నాయకులు శ్రీ జ్యోతిబాసు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర అర్టుప్రింటర్స్, విజయవాడ.